ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/



www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 6 సెప్టెంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 170 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## సిఎంను ఆహ్వానించిన ఖైరతాబాద్ ఉత్సవ కమిటీ




## ప్రపంచగతిని మార్చేస్తున్న
# సరికొత్త ఆవిష్కరణలు

### ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌తో ప్రపంచమే మారుతోంది
### కొత్త ఆవిష్కరణలు ప్రజల జీవితాల్లో పెను మార్పులు
### ఏఐతో సరికొత్త భవిష్యత్తును ఆవిష్కరిద్దాం
### 'గ్లోబల్ ఏఐ' సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి పిలుపు

**హైదరాబాద్,సెప్టెంబర్5(అక్షరం న్యూస్):**
సరికొత్త ఆవిష్కరణలు ప్రపంచాన్ని మార్చాయని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నేటి తరం అద్భుత ఆవిష్కరణ ఏఐ అని కొనియాడారు. హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీలో రాష్ట్ర ఐటీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్లోబల్ ఏఐ' సదస్సుకు సీఎం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హైదరాబాద్‌లో జీపీయూ ఆధారిత ఏఐ క్లౌడ్ ఏర్పాటులో భాగస్వామ్యంలో సదస్సులో చర్చించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడారు. కొత్త ఆవిష్కరణలు ప్రజల జీవితాల్లో మార్పులు తెస్తాయి. అవి ఆశలతో పాటు భయాన్నీ తీసుకొస్తాయి. విప్లవాత్మక మార్పులకు హైదరాబాద్ మాదిరిగా ఏ నగరమూ సిద్ధంగా లేదు. ఏఐ ద్వారా భవిష్యత్తుకు బలమైన పునాది వేశాం.





## ఛత్తీస్‌ఘఢ్ సరిహద్దుల్లో మరో
# ఎన్‌కౌంటర్
### ఆరుగురు మావోలను మతమార్చిన పోలీసులు







**భద్రాద్రి కొత్తగూడెం,సెప్టెంబర్5(అక్షరం న్యూస్):**
ఛత్తీస్‌గఢ్ తెలంగాణ సరిహద్దుల్లోని ప్రాంతాలు తుపాకీ మోతలతో దద్దరిల్లిపోతోంది. దంతెవాడ ఎన్కౌంటర్ మరువకముందే ములుగు జిల్లా సరిహద్దుల్లో మరో ఎన్కౌంటర్ జరిగింది. ములుగు, కొత్తగూడెం జిల్లాల సరిహద్దుల్లో జరిగిన భారీ ఎన్కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ములుగు జిల్లా సరిహద్దు దామెర తొడుగు అటవీ ప్రాంతంలో పోలీసులకు మావోయిస్టులకు మధ్య

## విద్యారంగ అభివృద్ధికి
# అధిక ప్రాధాన్యం

### విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ జివో విడుదల
### ఉపాధ్యాయ దినోత్సవంలో డిప్యూటి సిఎం భట్టి

**హైదరాబాద్,సెప్టెంబర్5(అక్షరం న్యూస్):**
విద్యారంగ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని, అందుకు తగ్గట్లుగా నిర్ణయాలు కూడా తీసుకుంటున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. అలాగే విద్య నేర్పుతున్న గురువులకు ఈ ప్రభుత్వం అంతే ప్రాధాన్యత ఇస్తోందని భట్టి విక్రమార్క అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 41 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రదానం చేశారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన రవీంద్ర భారతిలో గురు పూజోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాష్ట్రంలోని మొత్తం 27,862 ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తామని ప్రకటించారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని నిర్ణయం తీసుకుని జీవో విడుదల చేశామని అన్నారు. రాష్ట్రంలో వరదల సమస్యల



# శివాజీ విగ్రహ తయారీలో అవినీతి

### అందుకే కూలిందన్న రాహుల్

**పుణె,సెప్టెంబర్5:**
మహారాష్ట్రలో ఛత్రపతి శివాజీ విగ్రహం కూలడానికి కారణం విగ్రహం తయారీలో శిల్పి అవినీతి ఉందని కాంగ్రెస్ ఎంపి, విపక్షనేత రాహుల్ గాంధీ అన్నారు. దీనిపై ప్రధాని నరేంద్ర మోడీ క్షమాపణలు చెప్పాలన్నారు. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ కాంగ్రెస్ నాయకుడు పతంగ్ రావు కదం విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు మహారాష్ట్రలోని సాంగ్లీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతేకాక పెద్ద నోట్ల రద్దు(డీ మానిటైజేషన్), తప్పుడు పద్ధతిలో జిఎస్ టి అమలు చేయడంపై



## నిండుకుండలా
# సాగర్ జలాశయం

### ఇమూడు గేట్లు ఎత్తి 15వేల క్యూసెక్కుల నీటి విడుదల



## కెనాల్స్, చెరువుల
# పునరుద్దరణ

### తక్షణం టెండర్లు పిలవండి
### అధికారులను ఆదేశించిన మంత్రి ఉత్తమ్



**మహబూబాబాద్,సెప్టెంబర్5:**
భారీ వర్షాలకు తెగిపోయిన చెరువుకట్టలు, కెనాల్స్ పునరుద్ధరణకు వారం రోజుల్లో టెండర్లు పిలవాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల శాఖాధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో సంభవించిన వర్షపు ఉధృతికి జరిగిన నష్టంపై

## ఎలక్ట్రిక్ వాహనాలకు ఇక
# రాయితీ చెల్లు

### డిమాండ్ పెరగడంతో సబ్సిడీలు అవసరం లేదు
### కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి

**న్యూఢిల్లీ,సెప్టెంబర్5:** దేశంలో త్వరలో ఈవీల రేట్లు పెరిగే అవకాశం ఉంది. దేశంలోని ఎలక్ట్రిక్ వాహనాలకు ఇకపై ప్రభుత్వ రాయితీలు అవసరం లేదని తాజాగా భారత రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. వీటికి డిమాండ్ పెరగడం,



### ప్రపంచగతిని మార్చేస్తున్న
# సరికొత్త ఆవిష్కరణలు



ఎన్నికల ముందు డిక్లరేషన్ లో చెప్పినట్టే ఏఐ కి మొదటి ప్రాధాన్యత ఇస్తూ పెట్టబడి దారులను ఆహ్వానిస్తున్నామనం ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఏఐ రంగంలో పరిజ్ఞానం ఉన్నవారికి అవకాశాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని సీఎం అన్నారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ఏఐ రోడ్ మ్యాప్‌ను ఆవిష్కరించారు. రాబోయే రెండు, మూడేళ్లలో రాష్ట్రంలో ఏఐ అభివృద్ధికి చేపట్టే చర్యలను ఇందులో పేర్కొన్నారు. ఈ సదస్సుకు వివిధ ఐటీ సంస్థల ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. ఏఐలో పూర్తిగా పట్టు సాదించబోతున్నామన్నారు. తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఏటా అభివృద్ధి సాధిస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. డీప్‌ఫేక్ లాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఏఐని సరైన దారిలో ఉపయోగించుకుంటామని చెప్పారు. ప్రపంచస్థాయి యూనివర్సిటీలతో ఒప్పందం కుదుర్చుకుంటున్నామని పేర్కొన్నారు. ఎథికల్ ఏఐ విషయంలో జపాన్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌కు సమీపంలో 200 ఎకరాల్లో ఏఐ సిటీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రపంచ స్థాయి ఏఐ కంపెనీలు ఇక్కడ ఏర్పాటు అయ్యేలా చూస్తామని వివరించారు. రాబోయే రెండు రోజులు హెచ్‌ఐసీసీ వేదికగా ఏఐ పైనా చర్చలు, సెమినార్లు ఉంటాయని శ్రీధర్‌బాబు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ డెవలప్‌మెంట్‌కు మంచి అవకాశాలు ఉన్నాయని శ్రీధర్ బాబు అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దుర్వినియోగం చేయొద్దని ఆయన సూచించారు. హైదరాబాద్ లో 200 ఎకరాలు కేటాయించి ఏఐ సిటీని ఏర్పాటు చేస్తాము. రాబోయే మూడేళ్లల్లో గ్లోబల్ ఏఐ హబ్ గా హైదరాబాద్ అవతరిస్తుందని మంత్రి అన్నారు. ఏఐ పెట్టుబడులకు ఇండియా గమ్యస్థానంగా ఉందని ఐటీ మినిస్టర్ శ్రీధర్ బాబు వివరించారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో నిపుణులైన 2వేల మంది ఏఐ నిపుణులు సదస్సుకు వచ్చారు.

నాస్కామ్ సహకారంతో ఏఐ ఫ్రేమ్ వర్క్‌కు రూపకల్పన జరుగుతుంది. ఆవిష్కరణలకు పారిశ్రామిక నిపుణులతో రాష్ట్ర ప్రభుత్వం కలిసి పనిచేస్తోంది. అందరం కలిసికట్టుగా సరికొత్త భవిష్యత్తును ఆవిష్కరిద్దాం అని పిలుపునిచ్చారు. రైల్ ఇంజిన్, టీవి, కెమెరాతో ప్రారంభమైన ఆవిష్కరణలు ఇప్పుడు ఆర్టిఫీషియల్ దాకా వచ్చాయిన సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. క్రమంగా టెక్నాలజీ పెరుగుతోంది..

### ఛత్తీస్‌ఘఢ్ సరిహద్దుల్లో మరో
# ఎన్‌కౌంటర్

ఎదురుకాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందగా... మరి కొందరు గాయపడినట్టు తెలుస్తోంది. ఎదురుకాల్పుల ఘటనలో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారు. కరకగూడెం మండలం రఘునాథపాలెం సమీపంలోని అటవీ ప్రాంతంలో పోలీసులు–మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. మృతుల్లో మణుగూరు ఏరియా కమిటీ కార్యదర్శి లచ్చన్న సహా ఆయన దళానికి చెందిన ఆరుగురు ఉన్నట్లు గుర్తించారు. ఈ కాల్పుల్లో గ్రేహౌండ్ కానిస్టేబుల్‌కు తీవ్రగాయాలయ్యాయి. రఘునాథపాలెం ప్రాంతంలో గత కొంతకాలంగా ఈ దళం కార్యకలాపాలు కొనసాగిస్తోంది. ఛత్తీస్‌గఢ్ నుంచి వలస వచ్చిన ఈ దళానికి లచ్చన్న నాయకత్వం వహిస్తున్నారు. మృతుల్లో లచ్చన్నతో పాటు తులసి, శుక్రాం, రాము, దుర్గేష్, కోసి ఉన్నట్లు గుర్తించారు. మావోయిస్టులకు గడ్డుకాలం ఉన్నట్టు ఉంది. వరుస ఎన్‌కౌంటర్లు వారికి కంటిమీద కనుకులేకుండా చేస్తున్నాయి. బుధవారం ఛత్తీస్‌గడ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పదిమంది వరకు మృతి చెందారు. ఇప్పుడు తెలంగాణలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు హతమయ్యారు.

# విద్యారంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

వల్ల సీఎం రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరుకాలేకపోయారని తెలిపారు. 'ప్రస్తుత కంపెనీల అవసరాలకు అనుగుణంగా మన విద్యావ్యవస్థ లేదు. మన రాష్ట్ర విద్యా వ్యవస్థ ఇంకా మారాల్సి ఉంది. విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచేందుకే నైపుణ్య యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం. రాష్ట్రంలోని ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మారుస్తున్నాం. రాష్ట్ర విద్యార్థులు అంతర్జాతీయంగా పోటీ పడేలా తీర్చిదిద్దాలని భావిస్తున్నాం. సమాజాన్ని సన్మార్గంలో పెట్టడంలో గురువులది కీలకపాత్ర. అదృష్టం కొద్దీ మన రాష్ట్రంలో ఆదర్శమైన గురువులు ఉన్నారు. ప్రభుత్వ నిర్ణయాలను మన గురువులు చక్కగా అమలు చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియాన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేసినప్పుడు చక్కగా సహకరించారు. గురువులు ఎంత గొప్ప వాళ్ళైతే సమాజం కూడా అంత గొప్పగా మారుతుందని భట్టి విక్రమార్క అన్నారు. విద్యను, గురువులను గౌరవించేది కాంగ్రెస్ మాత్రమేనని వ్యాఖ్యానించారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతోనే ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించామన్నారు. మరో 6 వేల ఉపాధ్యాయ పోస్టుల కోసం ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని డిప్యూటీ సీఎం ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని 27, 862 విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్ అందిస్తామని ప్రకటించారు. ఇవాల్టి నుండే అమలు చేస్తున్నామని.. జీవో కూడా విడుదల చేశామన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ఇంకా మారాల్సి ఉందని.. అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కోదండరాంను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు , ఎమ్మెల్యేలు కోదండరాం, నర్సిరెడ్డి, రఘోత్తం రెడ్డి , ఏవీఎన్ రెడ్డి, ఉన్నత విద్య మండలి చైర్మన్ లింబాద్రి, విద్యా



శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, కమిషనర్లు దేవసేన , శృతి ఓజా , ఈవీ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### శివాజీ విగ్రహ
# తయారీలో అవినీతి



కూడా ప్రధాని మోడీ క్షమాపణలు చెప్పాలన్నారు. సింధుదుర్గ్ లోని రాజ్ కోట్ కోట వద్ద శివాజీ విగ్రహం కూలిపోయింది. ప్రధాని మోడీ గత వారం మహారాష్ట్ర సందర్శించి క్షమాపణలు కూడా కోరారు. 'మహారాష్ట్ర చక్రవర్తి మా ఆరాధ్య దైవం' అని కూడా అన్నారు. 35 అడుగుల శివాజీ విగ్రహాన్ని మోడీ గత ఏడాది డిసెంబర్ 4న ఆవిష్కరించారు. కానీ ఆ విగ్రహం ఆగస్టు 26న కూలిపోయింది. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ ' ప్రధాని మోడీ కేవలం మహారాష్ట్ర రాజుకే కాదు రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి క్షమాపణలు చెప్పాలి' అన్నారు. 'ప్రధాని పెద్ద కాంట్రాక్టులను కొంత మంది పారిశ్రామిక వేత్తలకు ఇస్తున్నందుకు, పెద్ద నోట్లను రద్దు చేసినందుకు(డీమోనిటైజేషన్), తప్పుడు జీఎస్ టి విధానం అవలంబించినందుకు, దానివల్ల చిన్న, మధ్య తరహా వ్యాపారులు దెబ్బతినడమేకాక, తద్వారా నిరుద్యోగం పెరిగినందుకు ప్రధాని క్షమాపణలు చెప్పాలి' అని రాహుల్ గాంధీ అనక్నారు. కోట్ల కొద్ది రూపాయల రుణ మాఫీ బడా పారిశ్రామిక వేత్తలకు చేస్తూ, రైతులకు రుణమాఫీ చేయకపోవడంపై కూడా విమర్శించారు. ధనవంతులకు రుణ మాఫీ చేసినప్పుడు, పేదలకు ఎందుకు చేయరు? అని ప్రశ్నించారు. త్వరలో మహారాష్ట్రలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్, దాని మిత్రపక్షం(మహా వికాస్ అఘుడి కూటమి) గెలిచి రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందన్నారు. ' అవసరమైనప్పుడు నేను ఇక్కడ ఉంటాను' అని భరోసా ఇచ్చారు.

### కెనాల్స్, చెరువుల
# పునరుద్దరణ

గురువారం నాడు నీటిపారుదల శాఖాధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జలసౌధలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా చెరువులు, కాలువల పునరుద్ధరణతో పాటు పాక్షికంగా దెబ్బతిన్న చెరువులు, కాలువల మరమ్మతులకు కూడా టెండర్ల పక్రియను తక్షణమే పూర్తి చేయాలన్నారు. వెంటనే పాలనాపరమైన అనుమతులు తీసుకుని శుక్రవారం ఉదయానికి ఆన్‌లైన్‌లో టెండర్లు అప్‌డేట్

చెయ్యాలని మంత్రి అధికారులకు సూచించారు. ఇంతటి వర్షపు ఉధృతిలోనూ విధుల్లో నిమగ్నమయి పనిచేసిన నీటిపారుదల శాఖా సిబ్బందిని ఆయన అభినందించారు. అయితే అదే సమయంలో తాను స్వయంగా క్షేత్ర స్థాయిలో పర్యటించినప్పుడు కొన్ని వాస్తవాలు వెలుగు చుశాయన్నారు.

రెగ్యులేటరీలు, షట్టర్లు పనిచేస్తున్నాయా లేదా అన్న పరిశీలన కనిపించలేదన్నారు. తద్వారా విపత్తులు సంభవించినప్పుడు దుష్పరిణామాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. ఒక దగ్గర రెగ్యులేటరీ జామ్ అయ్యిందన్నారు. మరోచోట షట్లర్ ఎత్తుతుంటే తెగిపోయిందన్నారు. ఈ తరహా సంఘటనలు మరోసారి పునరావృతం అయితే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఇటువంటి సంఘటనలు చోటు చేసుకుంటే అందుకు సీఈలే బాధ్యత వహించాల్సి ఉంటుందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వెల్లడించారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖా ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్‌సీలు అనిల్ కుమార్, నాగేందర్ రావు, హరేరాం, శంకర్.. నీటిపారుదల శాఖా సలహాదారుడు అదిత్యా దాస్ నాథ్, డిప్యూటీ ఈఎన్‌సీ కే.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నీటిపారుదల శాఖా చీఫ్ ఇంజినీర్లు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

### నిండుకుండలా
# సాగర్ జలాశయం

కామారెడ్డి,సెప్టెంబర్5:కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ జలాశయం నిండుకుండలా మారింది. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో భారీగా వరద అక్కడికి చేరుతోంది. దీంతో మూడు గేట్లు ఎత్తి 15వేల క్యూసెక్కుల నీటిని మంజీరా నదిలోకి విడుదల చేస్తున్నారు. ఈ మేరకు జలవనరులశాఖ అధికారులు తెలిపారు. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 1,405 అడుగులు. ప్రస్తుతం 1,404 అడుగులకు చేరుకుంది. దీంతో మూడు గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్‌కు భారీ వరద కొనసాగుతున్నది. ఎగువ మహారాష్ట్ర, గోదావరి పరివాహక ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు ఎస్సారెస్పీకి భారీగా వరద వస్తోంది. ప్రస్తుతం 2 లక్షల 25 వేల క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తుండడంతో 3లక్ష 24వేల క్యూసెక్కుల ఔట్ ఎ÷–లోను 41 వరద గేట్ల ద్వారా దిగువకు వదులుతున్నారు. ఎస్సారెస్పీలో గరిష్ఠ నీటిమట్టం 1,091 అడుగులు కాగా 1,089 అడుగులకు చేరుకుంది. ప్రస్తుతం 73.458 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. కాగా, భారీ వర్షాల నేపపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకి రావొద్దని అధికారులు హెచ్చరించారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏ అవసరం వచ్చినా అధికారులకు ఫోన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. నవీపేట మండలంలోని మిట్టాపూర్ శివారులోని వందలాది ఎకరాల పంట నీట మునిగింది. శ్రీరాంసాగర్ బ్యాక్ వాటర్ ముంచెత్తడంతో వరి పైర్లు పూర్తిగా మునిగి పోయాయి. మహారాష్ట్ర ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరికి వరద పోటెత్తింది. మండలంలోని యంచ, నందిగామ, మిట్టాపూర్, కోస్లీ,బినోలా తదితర గ్రామాలకు చెందిన పంట పొలాలను శ్రీరాంసాగర్ బ్యాక్ వాటర్ ముంచెత్తింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

### ఎలక్ట్రిక్ వాహనాలకు ఇక
# రాయితీ చెల్లు

ఉత్పత్తి ఖర్చులు తగ్గడం వల్ల ఇకపై సబ్సిడీ అవసరం లేదన్నారు. ఢిల్లీలో జరిగిన బ్లూమ్‌బెర్గ్ సమ్మిట్‌లో గడ్కరీ ఈ మేరకు పేర్కొన్నారు. ప్రారంభ వ్యయం ఎక్కువగా ఉందని, అయితే డిమాండ్ పెరగడంతో ఉత్పత్తి ఖర్చులు తగ్గాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎలక్ట్రిక్ వాహనాలు ఇప్పటికే అనుకూలమైన పన్నును అనుభవిస్తున్నాయని, ఇ÷ఎలపై ఉ÷ు కేవలం 5శాతం మాత్రమే ఉందన్నారు. ఇది పెట్రోల్, డీజిల్ వాహనాలతో పోలిస్తే చాలా ఎక్కువ ప్రయోజనాన్ని అందజేస్తుందని గడ్కరీ వెల్లడించారు. ఈ క్రమంలో సబ్సిడీ డిమాండ్ ఇకపై సమర్థించ

బడదని కేంద్ర మంత్రి భావించారు. ఈ నేపథ్యంలో క్లీన్ ఎనర్జీ వైపు విస్తృతంగా మారాలని గడ్కరీ సూచించారు. కానీ దేశంలో ఇంకా పెట్రోలు, డీజిల్‌పై భారతదేశం ఆధారపడటం ఒక ఆందోళనకర విషయమని గడ్కనీ అన్నారు. కానీ పెట్రోల్, డీజిల్ వాహనాలపై అదనపు పన్నులు విధించే అంశాన్ని ఆయన తిరస్కరించారు. ప్రజా రవాణాలో ఇ÷ఎల విస్తరణ గురించి ప్రస్తావించారు. పెట్రోల్ డీజిల్ వాహనాలపై ఆధారపడటం వల్ల కాలుష్య స్థాయిలు పెరుగుతున్నాయని, ఇలాంటి క్రమంలో ఎలక్ట్రిక్ బస్సులు కీలక పాత్ర పోషిస్తాయని నితిన్ గడ్కరీ అన్నారు. అయితే ప్రభుత్వం ఇయూ కంపెనీలకు ఇచ్చే సబ్సిడీ కారణంగా కొనుగోలుదారులు కొంత ప్రయోజనం పొందుతున్నారు. ఇకపై త్వరలో సబ్సిడీ ముగిస్తే ఆ భారాన్ని కంపెనీలు వినియోగదారులపై మోపే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం వాహనం కొనుగోలు చేసే సమయంలో ప్రభుత్వం ఇ÷ఎ వినియోగదారులకు తగ్గింపులను అందిస్తుంది. కంపెనీలు డిస్కౌంట్లను పొందడం ఆపివేస్తే, కస్టమర్లకు కూడా ఈ డిస్కౌంట్లను కంపెనీలు నిలిపివేసే అవకాశం ఉంది. ప్రస్తుతం ద్విచక్ర వాహనాలపై 40 శాతం వరకు తగ్గింపు అందుబాటులో ఉంది. అదేవిధంగా త్రీవీలర్లు, నాలుగు చక్రాల వాహనాలపై కిలోవాట్‌కు రూ.10,000 వరకు రాయితీ ఇస్తున్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న తాత్కాలిక ఎలక్ట్రిక్ మొబిలిటీ ప్రమోషన్ స్కీమ్ 3 సెప్టెంబర్ 2024లో ముగుస్తుంది.

### సమాజ ప్రగతిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం
### వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

హనుమకొండ,సెప్టెంబర్5(ఆర్‌ఎన్‌ఎ): సమాజ ప్రగతిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో హనుమకొండ జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం, ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ఎంపీ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ, పరకాల, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కె. ఆర్. నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జ్యోతి ప్రజ్వలన చేసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ తాము చదువు చెప్పిన విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకుంటే గురువులు ఎంతో సంతోషపడతారని పేర్కొన్నారు. ప్రతి విజేత కూడా తన విజయానికి కారణం గురువులే అని చెబుతుంటారని అన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించేది ఉపాధ్యాయులేనని తెలిపారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను మరింత మెరుగు పరిచే విధంగా గురువులు తోడ్పాటునందించి ఉన్నత స్థాయికి చేరడంలో కృషి చేస్తారన్నారు. కరోనా సమయంలో పిల్లలకు మొబైల్ ఫోన్లను ఇవ్వడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. విద్యార్థులను సమగ్ర మూర్తిమత్వంతో గురువులు తీర్చిదిద్దా లన్నారు. ఈ సందర్భంగా గురువులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్నవారికి అభినందనలు తెలియజేశారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశ భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసేది గురువులేనని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలోకి రావడంలో ఉపాధ్యాయుల సహకారం కూడా ఎంత ఉందన్నారు. రాబోయే రోజులలో కొత్త వరంగల్ ను చూడబోతున్నారని తెలిపారు. కొత్త వరంగల్ ను చూడడంలో ఉపాధ్యాయుల భాగస్వామ్యం ఉండాలన్నారు. ఇటీవల నిర్వహించిన ఉపాధ్యాయ బదిలీలను అత్యంత పారదర్శకంగా నిర్వహించు కున్నామని పేర్కొన్నారు. గురుపూజోత్సవం సందర్భంగా సభాధ్యక్షత వహించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో మార్పు రావాలంటే అది ఉపాధ్యాయులతోనే సాధ్యమని పేర్కొన్నారు. సమాజంలోని వివిధ వర్గాలు ఉపాధ్యాయుల పైన ఎంతో నమ్మకం కలిగి ఉంటారని తెలిపారు. ఉపాధ్యాయులు చేసే సేవలను కొలువలేమని , సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి ఎంతో గౌరవం ఉందన్నారు. గురువులు అందించిన ప్రోత్సాహంతోనే ఈ స్థాయిలో మీ ముందున్నానని చెప్పారు. ఉత్తమ ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ఈ స్థాయిలో ఉండడానికి తన గురువులే కారణమని తెలిపారు. తాను డాక్టర్ అవుదామని అనుకున్నానని, కానీ కాలేకపోయానని చెప్పారు. తన గురువు కొమురయ్య జాతీయస్థాయి లో క్రీడాకారునిగా రాణించేలా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. సమాజంలో ఎవరి నుంచి ఏమీ ఆశించని ఉద్యోగం ఏదైనా ఉందంటే అది ఉపాధ్యాయ వృత్తి మాత్రమేనని అన్నారు. అజ్ఞానం నుండి విజ్ఞానం వైపు నడిపించే వారే గురువులని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధ్యాయులు అందించే విద్యనే అన్ని రంగాల్లో రాణించేలా తోడ్పడుతుందని అన్నారు. విద్యార్థులు ఉన్నతంగా రాణించాలంటే ఉపాధ్యాయుల కృషి ఎంతో అవసరమని పేర్కొన్నారు . జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను అందజేస్తున్నట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు సమకూరాయని పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో పాఠశాలల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉందని, ఈ సందర్భంగా ఉపాధ్యాయులందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ప్రగతి నివేదికను జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి వివరించారు. ఉత్తమ పనితీరుతో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 31మంది ఉపాధ్యాయులను ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు రాజేందర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, కలెక్టర్ ప్రావీణ్య శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందించి అభినందనలు తెలియజేశారు. హనుమకొండ లోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ పాఠశాల విద్యార్థులు చేసిన స్వాగతం నృత్యం, పాడిన పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో 49వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల మానస, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




### సిఎంను ఆహ్వానించిన
### ఖైరతాబాద్ ఉత్సవ కమిటీ

**హైదరాబాద్,సెప్టెంబర్5(అక్షరం న్యూస్):** వినాయక నవరాత్రి ఉత్సవాలకు రావాలని సిఎం రేవంత్ రెడ్డిని ఖైరతాబాద్ శ్రీ గణెళిష్ ఉత్సవ కమిటీ ఆహ్వానం అందించింది. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రికను అందచేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అర్చకులు ఆశీర్వచనం అందించారు. వీరివెంట ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేదంర్ తదితరులు ఉన్నారు. ఇదిలావుంటే ఖైరతాబాద్ గణెళిశ్ ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు చేశారు.



## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం



**కామారెడ్డి జిల్లా/కామారెడ్డి: ఎల్లారెడ్డి/సెప్టెంబర్5/అక్షరంన్యూస్:**
ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉ పాధ్యాయ అవార్డుకు ఎంపికైన ఉర్దు మీడి యం ప్రాథమికోన్నత పాఠశాల రైల్వే స్టేషన్ కామారెడ్డి ప్రధానోపాధ్యాయుడు ఎం.డి. హబీబొద్దీన్ ను ఘనంగా సన్మానించారు గురువారంటిటియుఆధ్వర్యంలో టిటియు జిల్లా అధ్యక్షుడు ఎండి ముజీబుద్దిన్ ప్రధా న కార్యదర్శి కామ్లే గోపాల్ జిల్లా కేంద్రంలో ని ఉర్దూ మీడియం ప్రాథమికోన్నత పాఠశా లలో ఆయనకు శాలువా కప్పి పూలమాల తో ఘనంగా సన్మానించారు ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ జిల్లా ఉత్తమ ఉపా ధ్యాయునిగా ఎంపిక కావడం సంతోషంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశా లకు చెందిన ఉపాధ్యాయులు శంకర్ షా హిద్ పర్వీన్ హాలీమ మాహె జబీన్ షాకెరా సుల్తానా తదితరులు విద్యార్థినీ విద్యార్థు లు పాల్గొన్నారు

## ఐద్వా సేకరించిన వస్తువులు బివికె ట్రస్టుకు అందజేత...



**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 5 (అక్షరంన్యూస్)**
అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో
ఖమ్మం మున్నేరు వరద బాధితుల సహాయార్థం సేకరించిన బట్టలు, బియ్యం, బిస్కెట్లు తదితర నిత్యావసర వస్తువులను గురువారం వరద బాధితులకు పంపిణీ చేయడానికి ఖమ్మం బివికె ట్రస్టు వారికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏకధాటిగా కురిసిన భారీ వర్షాల వలన వచ్చిన మున్నేరు వరదలకు సర్వం కోల్పోయి తీవ్రంగా నష్టపోయిన ప్రజలకు సహాయం చేయడానికి సహాకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి, పారుపల్లి ఝాన్సీ, వసుంధర, మాదినేని లక్ష్మి, పత్తిపాక సులోచన, ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజిత తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) సెప్టెంబర్ 05:**
భారత మాజీ రాష్ట్రపతి శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టిన రోజు సందర్భంగా దేశ వ్యాప్తంగా నిర్వహించుకునే ఉపాధ్యాయ దినోత్సవాన్ని స్థానిక లయన్స్ క్లబ్ అఫ్ రఘునాథపల్లి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.క్లబ్ అధ్యక్షుడు లయన్ కందుల అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను శలువా తో సత్కరించి ఉపాధ్యాయులు సేవలను కొనియాడారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఉపాధ్యాయులు కొవ్వొత్తి లా వెలుగుతు విద్యార్థులకు వెలుగునిచ్చే నిరంతర కృషి చేస్తారని అనిల్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ పూర్వ అధ్యక్షుడు శంకర్ రెడ్డి, లక్ష్మణ్ క్లబ్ కార్యదర్శి కరీంకొండ ప్రదీప్ ,కోశాధికారి కోళ్ళ రాజు గౌడ్ , కడారీ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## గురువులకు వందనం ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 05(అక్షరం న్యూస్)**
ఓదెల జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినం పురస్కరించుకొని రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేశారు అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని
పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి వి. పద్మ మాట్లాడుతూ, ఉపాధ్యాయ దినోత్సవం గురించి రాధాకృష్ణన్ సేవల గురించి వివరించారు. అన్ని వృత్తులలో ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని, ఎంత ఎదిగిన తమ గురువులను మరచిపోవద్దని తెలిపారు. ఉపాధ్యాయులను, సీఆర్పీలను ఐఆర్పిను విద్యార్థుల చేత సన్మానించారు, ఈ కార్యక్రమంలో సిఆర్పిలు ఐఆర్పి, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# గణేష్ మండపాలకు పోలీసుల అనుమతి తప్పనిసరి

### – పోత్కపల్లి ఎస్సై జి. అశోక్ రెడ్డి



**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 05(అక్షరం న్యూస్)**
ఓదెల మండల పరిధిలోని అన్ని గ్రామాలలో గణేష్ నవరాత్రులను దృశ
గణేష్ మండపాల నిర్వహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలి అని ఎస్సై జి అశోక్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గణేష్ నవరాత్రులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ఇందుకోసం ముందుగా నిర్వహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం,నిమజ్జనం తేదీ,ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ పోర్టల్ వెబ్ సైట్ ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదుచేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలి, దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్లైన్ ద్వారా అనుమతులు జారీచేస్తారని మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి అని, గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలి అని,షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించాలి అని,
గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు,మండపాల బాధ్యత వహించే వారి వివరాలు,ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలి అని, ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్కువ శబ్దకాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలి అని,
సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి అని, మండపాల్లో ఎట్టిపరిస్థితులోను డిజేలను ఏర్పాటు చేయరాదు అని,గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి అని, గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శనను దృష్టిలో వుంచుకోని మండపాలలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు,ఇసుక ఏర్పాటు చేసుకోవాలి అని, గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం,పేకాట అడటం,లక్కీ డ్రాలు నిర్వహించడం,అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు,అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం,పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం అని, విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి,పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు అని, మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు,ప్లాస్టిక్ సంచులు,వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లుయితే తక్షణమే డయల్ 100గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి అని తెలిపారు.

## పంట నష్టపరిహారం రూ.10, వేలు సరిపోవు... రూ.50, వేలు ప్రకటించండి...

**తెలంగాణ రైతు సంఘం డిమాండ్..**
**కౌలు రైతుకు కూడా నష్టపరిహారం అందించాలి..**
**పట్టా లేకున్నా వ్యవసాయం చేసే ప్రతి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి..**
**బొంతు రాంబాబు**
**మండలంలో పంట నష్టాన్ని పరిశీలించిన తెలంగాణ రైతు సంఘం బృందం ..**





**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 5 (అక్షరంన్యూస్)**
కూసుమంచి:ఇటీవల భారీ వర్షాలకు వరదలకు మండలంలో భారీ ఎత్తున రైతులకు పంట నష్టం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పంట నష్టపరిహారం రూ.10వేలు ఎటు సరిపోవని, నష్టపరిహారాన్ని ప్రతి ఎకరాకు రూ .50 వేల ప్రకటించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదినేని రమేష్ బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని నర్సింహులగూడెం, పాలేరు, మల్లయి గూడెం, తుమ్మ తండా, పెరకసింగారం, జుజ్జుల్ రావు పేట భగత్ వీడు తదితర గ్రామాలలో తెలంగాణ రైతు సంఘం నాయకులు , రైతులతో కలిసి వారు వదలకు దెబ్బతిన్న పంట పొలాలను పర్యటించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఇటీవల వచ్చిన భారీ వర్షాలకు, భారీ వరదలకు జిల్లా వ్యాప్తంగా రైతులకు పంట నష్టం జరిగిందని ,ముఖ్యంగా కూసుమంచి మండలంలో రైతులకు కొంత నష్టం తీవ్రస్థాయిలో జరిగిందని రైతుల ఎక్కువ శాతం పొలాల్లో ఇసుక మేటలు పెట్టిందని, భూమి కూడా వ్యవసాయ భూమి కూడా వ్యవసాయం పనికి రాకుండా కోతకు గురైందని వారు ఆవేద వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతి ఎకరాకు పదివేల రూపాయలు ఎటు సరిపోవని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వ్యవసాయ శాఖ యంత్రాంగాన్ని పంపి పంట నష్టాన్ని సర్వే చేసి రైతుల పరిస్థితి ప్రభుత్వానికి తెలియజేయాలని,, ఒక్కొక్క రైతు పొలంలో ఇసుక మేటలు పెట్టి ఉన్నాయని, అవి తొలగించడం ప్రస్తుతం సాధ్యం కాదని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రూ. 10వేలు ఇసుక తరలింపునకు సరిపోవని అన్నారు . రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలసించుకోవాలని వారు డిమాండు చేశారు .వరి పంట నష్టపోయిన రైతులకు ఎకరానకి రూ.25 వేలు, మిర్చి ,పత్తి తదితర పంటలకు ప్రతి ఎకరాకి నష్టపోయిన రైతుకు రూ.50 వేల రూపాయలు నష్టపరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందించాలని కోరారు.
అలాగే వరదల వల్ల భూమి కోతకు గురైన, ఇసుక మేటల పెట్టిన పొలాల రైతుల కు అదనంగా మరో రూ.50 వేలును రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ భారీ వర్షాలకు వరదలకు జిల్లాలో కౌలు రైతులు కూడా తీవ్రంగా దెబ్బతిన్నారని జిల్లాలో ఉన్న కౌలు రైతులందరికీ పంట నష్టపరిహారం అందించాలని, అలాగే పట్టాదార్ పాస్ పుస్తకాలు లేకున్నా వ్యవసాయం చేసే రైతులందరికీ నష్టం జరిగి ఉంటే అలాంటి రైతులకు ప్రతి ఒక్కరికి నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..అనంతరం తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండి రమేష్ మాట్లాడుతూ... మొన్న వచ్చిన భారీ వర్షాలకు వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, పంట నష్టం జరిగిన రైతులందరికీ రూ.50 వేల నష్టపరిహారం తక్షణమే అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు మల్లెల సన్మత్ రావు, యడవల్లి రమణారెడ్డి, తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బిక్కసాని గంగాధర్, తోటకూరి రాజు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు శీలం గురుమూర్తి, చీర్ల రాధాకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మూడు గన్య నాయక్, నాయకులు కర్ణ బాబు, ఆయా గ్రామాల రైతు సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సాయంతో పాటు మా సాయం కూడా...

**శుక్రవారం సాయంత్రానికల్లా బాధితుల అకౌంట్లలోకి రూ. 10వేలు..**
**ఖమ్మం రూరల్ మండల పర్యటనలో మంత్రి పొంగులేటి...**
**ద్విచక్రవాహనం పై తిరుగుతూ వరద సహాయక చర్యలు పరిశీలన...**





**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 5 (అక్షరంన్యూస్)**
ఖమ్మం రూరల్ : పాలేరు నియోజకవర్గంలోని వరద ముంపు బాధితులకు ప్రభుత్వ సాయంతో పాటు పొంగులేటి స్వరాజ్యం – రాఘవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ తరుపున తమ వంతు సాయం కూడా అందించనున్నట్లు తెలంగాణ రెవెన్యూ, విపత్తు నిర్వాహణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని రాజీవ్ గృహకల్ప, కరుణగిరి, నాల్గవ తరగతి ఉద్యోగుల కాలనీ, జలగం నగర్, పెద్దతండా, కె.బి.ఆర్ నగర్, అభయటౌన్ షిప్, దానవాయిగూడెం, రామన్నపేట తదితర ప్రాంతాల్లో బాధితులకు అందుతున్న వరద సహాయక చర్యలను ద్విచక్రవాహనం పై కలియతిరుగుతూ పరిశీలించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వరద ముంపు బాధితులకు శుక్రవారం సాయంత్రం కల్లా రూ.10వేల వారి అకౌంట్లలోకి జమ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతీ ఇంటికి వరద సాయం అందజేస్తామని బాధితులు ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. కట్టు బట్టలతో సహా అనేక కుటుంబాలు నష్టపోయాయన్నారు. మహిళలకు రెండు చీరలు, పురుషులకు రెండు లుంగీలతో పాటు రెండు టీ షార్ట్ లను అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రభాలించకుండా ఆశ వర్కర్లు అవగాహన కల్పించాలి

**మద్నూర్ /సెప్టెంబర్ 05 (అక్షరం న్యూస్ – కామారెడ్డి )**
వాతావరణం లో మార్పులు రావడంతో కుండా పోత వర్షాల మూలంగా సీజనల్ వ్యాధులు ప్రభాలించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని డో%శీ%గ్లీ పి.హెచ్.సి. వైద్యురాలు శ్రీలేఖ తెలిపారు. గురువారం రోజున ఉమ్మడి మండలాల ఆశ వర్కర్లతో ఆసుపత్రి ఆవరణలో సమావేశం ఏర్పార్చడం జరిగింది. ఈ సమావేశానికి రెండు మండలాల గ్రామాల నుండి ఆశ వర్కర్లు హాజరు కావడం జరిగింది. సమావేశం లో వైద్యురాలు శ్రీలేఖ సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ వ్యాధులు సంక్రామించకుండా గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించి వ్యాధులను నిరోధించి ప్రజలు ఆరోగ్యంగా ఉండే విధంగా సహాకారం అందించాలని కోరారు. వర్షాలు పడటం తో రహదారులపై, కాలనీలలో నీరు నిల్వ ఉండి దోమలు అధికమై లేనిపోని రోగాలకు ఆస్కారం ఏర్పార్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. గ్రామ పంచాయతీ సెక్రెటరీలకు తెలియజేసి కాలనీ లు శుభ్రంగా ఉండే విధంగా, బ్లీచింగ్ పౌడర్ , చెత్త చెదారం ఉండకుండా, మురికి కాలువలు పరిశుభ్రంగా ఉండే విధంగా, ఇంటి పరిసరాలలో గుంతలు లేకుండా, నీరు నిల్వలేకుండా, పగిలిన కుండీలు, కొబ్బరి బొండాలు, టైర్ల ద్వారా నీటి నిల్వగా ఉండి దోమలు పుట్టుకోరావడం జరుగుతుందని తెలిపారు. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకునే విధంగా, వ్యాధులకు లోను కాకుండా ప్రజలు ఆరోగ్యంగా ఉండే విధంగా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. చిన్న పిల్లలకు, పెద్దలకు జ్వరాలు వచ్చిన తక్షణమే ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వైద్యం నిర్వహించుకొని మందులను వాడి ఆరోగ్యంగా ఉండాలని కోరారు. కలుషిత నీరు అసలుకు తాగారాదని తెలిపారు. ఆశ వర్కర్లు గ్రామ ప్రజలకు ఆయా కుటుంబాలకు ఇంటికి వెళ్లి అవగాహన కల్పించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉమ్మడి మండలాల ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



# అక్రమ కట్టడాలపై ఎల్ టీ ఆర్ కేసులు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలి...

**మానవ హక్కుల పరిరక్షణ వేదిక...**
**పి ఓ ఆదేశాలు పట్టించుకోరా..**
**డ్రైనేజీ, ఫుట్ పాత్ లను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి.**
**లబ్ధిదారులకు వెంటనే డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి.**
**నిర్లక్ష్యపు డాక్టర్లను తొలగించాలి.**
**మానవ హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్.**




**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 5/ అక్షరం న్యూస్ :**
ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం పట్టణంలో వందలాది అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారని తక్షణమే వాటిని కూల్చివేసి ఎల్ టి ఆర్ కేసులు నమోదు చేసే విధంగా చొరవ తీసుకోవాలని మానవ హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్ అన్నారు. గురువారం భద్రాచలం శాసనసభ్యుని క్యాంపు కార్యాలయం నందు మహబూబాబాద్ పార్లమెంటు సభ్యుడు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావుకు వినతిపత్రం అందించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలో ఏజెన్సీ ప్రాంత చట్టాలకు విరుద్ధంగా అనేక అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారని, గ్రామపంచాయతీ, రెవెన్యూ అధికారులకు అనేకసార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోకపోవడం వలన విచ్చలవిడిగా అనుమతి లేని అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా కొనసాగించడం దుర్మార్గమని ఆయన అన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయానికి కూతవేటు దూరంలో శ్రీపతి సేవ సంస్థ అనే పేరుతో ఓ వ్యక్తి అక్రమంగా నిర్మిస్తున్న ఆరు అంతస్తుల అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి, జిల్లా పంచాయతీ అధికారి ఇతర అధికారులకు అనేక వినతి పత్రాలు ఇచ్చిన అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి దృష్టికి అక్రమ నిర్మాణంకు సంబంధించిన వినతి పత్రం ఇవ్వగా వెంటనే ఆ నిర్మాణాన్ని తొలగించాలని గ్రామపంచాయతీ అధికారులకు ఆదేశించిన ఈరోజు వరకు చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యమేమిటో తెలియడం లేదన్నారు. గత సంవత్సరం ఫిబ్రవరి నెలలో డబల్ బెడ్ రూమ్ లను గిరిజన లబ్ధిదారులను పిలిపించి ఇండ్లు కేటాయించినా ఈరోజు వరకు లబ్ధిదారులకు ఇండ్లు ఇవ్వకపోవడం గిరిజనులను అవమానించడమే అవుతుందన్నారు. ఈనెలలో తప్పకుండా డబల్ బెడ్ రూమ్ లు ఇస్తామని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు హామీ ఇచ్చారన్నారు. భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కొంతమంది వైద్యులు నిర్లక్ష్య ధోరణిలో వ్యవహరిస్తున్నారని, సమయపాలన పాటించకుండా ఉద్యోగం చేస్తూ లక్షలాది రూపాయలను జీతం గా తీసుకుంటూ విధులు నిర్వహించకపోవడం బాధాకరమన్నారు. కొంతమంది డాక్టర్లు ఇతర ప్రాంతాలకు బదిలీ అయ్యి మరల డిప్యూటేషన్ ల పేరుతో ఇక్కడికి రావడం వారి ప్రైవేటు ఆసుపత్రుల నిర్వహణకేనని ఆయన అన్నారు. ప్రైవేటు ఆసుపత్రిలో నిర్వహిస్తున్న వారికి ప్రభుత్వ ఆసుపత్రులలో ఉద్యోగం ఇవ్వరాదన్నారు. ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు విధులు నిర్వహించాల్సిన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి డాక్టర్లు రెండు గంటలు మాత్రమే డ్యూటీ కి వచ్చి పోతున్నారన్నారు. రాత్రి సమయంలో కూడా ఓ గైనిక్ డాక్టర్ ను ఏర్పాటు చేయాలన్నారు. భద్రాచలం పట్టణంలో డ్రైనేజీలు, ఫుట్ పాత్ లు చెరువులు ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 5/ అక్షరం న్యూస్ :**
ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయంలో ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ డివిజన్ గౌరవ అధ్యక్షులు వై మంగయ్య , ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్, కోశాధికారి డి కృష్ణమూర్తి గార్ల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు.
ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా డాక్టర్ రాధాకృష్ణన్ చిత్రపటానికి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం వి ఎస్ ఎస్ నారాయణ. నాయకులు మాదిరెడ్డి రామ్మోహనరావు , ఎస్ రాజబాబు. టి శివప్రసాద్, నాళం సత్యనారాయణ గార్లు పూలదండలు వేసి నివాళులు అర్పించారు ఎస్ రాజబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికి అపారమైన గౌరవాన్ని తెచ్చిపెట్టిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ని శ్లా ఘిస్తు మాట్లాడారు. ఇంకనూ మాదిరెడ్డి రామ్మోహనరావు ఎంవిఎస్ నారాయణ కే ఎస్ ఎల్ వి ప్రసాద్ డి కృష్ణమూర్తి తదితరులు ప్రసంగించారు. తరువాత కార్యక్రమానికి హాజరైన నరసింహారావు, బి రాజు, కన్నయ్య లాల్, వి రాంబాబు, వీరభద్రరావు, జివి రమణ, అక్కయ్య, నిర్మలానందం, తదితరులు చిత్రపటానికి పూలు చల్లి నివాళులు అర్పించారు.
అనంతరం పెన్నులు మరియు స్వీట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

## రామ సహాయం అనసూయమ్మ జయంతి సందర్భంగా అన్నదానం...



**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 5 (అక్షరంన్యూస్)**
ఖమ్మం: శ్రీమతి రామసహాయం అనసూయమ్మ జయంతి సందర్భంగా నగరంలోని అన్నం సేవా ఫౌండేషన్ అనాథ శరణాలయంలో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి అన్నదానం చేశారు. 227 మంది మతి స్థిమితం లేని, అనాథ, దివ్యాంగ, వృద్ధులకు భోజనాలు అందించారు.
ఈ సందర్భంగా ఎంపీకి అనాథ శరణాలయం నిర్వాహకులు అన్నం శ్రీనివాస రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యకమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, స్వామి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు సన్మానం



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 5/అక్షరం న్యూస్:**
ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని బీసీ సంఘంమండల అ ధ్యక్షుడు కురుమసాయిబాబాఆధ్వర్యంలో గురువారంఎల్లారెడ్డి ఆదర్శపాఠశాలలో పా ఠశాలకు చెందిన ఉపాధ్యాయులకు శాలు వాలతో ఘనంగా సన్మానించారుఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యా యుల సేవలు మరువలేనివని విద్యార్థికి జీవితంలో ఏ స్థాయికి ఎదగాలన్న కేవలం అది ఉపాధ్యాయులవల్లే సాధ్యమ వుతుం దని అన్నారుఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సాయిబాబా అధ్యాపక బృందం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా గురుపూజోత్సవం...



**ఖమ్మం/వైరా సెప్టెంబర్ 5 (అక్షరంన్యూస్)**
సమాజంలో గురువు పాత్ర చాలా విలువైనదని వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఎల్ నవీన జ్యోతి పేర్కొన్నారు. సెప్టెంబర్ 5 గురుపూజోత్సవ సందర్భంగా ,ఈరోజు కళాశాలలో ఘనంగా గురుపూజోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి ప్రిన్సిపాల్ ఎల్ నవీన జ్యోతి పూలమాలతో వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో మాట్లాడుతూ, సమాజంలో గురువులు పాత్ర చాలా కీలకమైందని సమాజం ప్రగతికి గురువులు చాలా మార్గదర్శకులు తెలియజేశారు. భారత మొదటి ఉపరాష్ట్రపతి, రెండవ రాష్ట్రపతిగా చేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు కొనియాడుతూ, భారత ప్రభుత్వం 1962 నుంచి సె సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా ఎస్ ఈపి -5 దేశవ్యాప్తంగా గురుపూజోత్సవం జరుపుకోవడం జరుగుతుంది అని తెలిపారు . ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

### - ఐసీడిఎస్ సూపర్ వైజర్ శ్రీలత

**కరీంనగర్, తిమ్మాపూర్ సెప్టెంబర్ 05 (అక్షరం న్యూస్)**
పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలిగి ఉంటారని అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు, పౌష్టికాహారం అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఐసీడిఎస్ సూపర్ వైజర్ శ్రీలత అన్నారు. గురువారం తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ ను ఆమె సందర్శించారు. పిల్లల ఎత్తు, బరువు కొలతలను పరిశీలించారు. పిల్లల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నెల పిల్లల ఎత్తు బరువు చూడాలని దీనికి పిల్లల తల్లులు ప్రత్యేక చొరవ తీసుకొని అంగన్వాడి సెంటర్లో సంప్రదించాలని సూచించారు. ఎత్తు బరువు తక్కువ ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్ మామిడి, డాక్టర్ అలేఖ్య, పోషణ బ్లాక్ కోఆర్డినేటర్ ప్రణీత, ఏఎన్ఎం రజిత అంగన్వాడి టీచర్ పాశం సరోజన ఫీల్డ్ అసిస్టెంట్ మంజుల, సీపీ శారద, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు..



## వైరాలో ఘనంగా ఉపాధ్యాయ వేడుకలు ..



**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 5 (అక్షరంన్యూస్)**
వైరా మండలంలో గత కొన్నేళ్లుగా సాఫ్ట్ వేర్ ఉద్యోగం లో రానిస్తూ ఎంతో మందికి %ఖుశ్రా %నిధి ఐటి సాఫ్ట్ వేర్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ , మోక్షతనిది చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఐన శ్రీరామోజీ ఉప్పలా చారి ఎంతో మంది నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణ ఇస్తున్నా తమ విద్యార్థిని విద్యార్థులు చాలా ఘనంగా సన్మానం చేశారు. ఎంతో మంది పేద, నిరుద్యోగ యువతను చేరదీసి కఠోరమైన శిక్షణ ఇస్తూ ఐటి రంగంలో రానించేలా మెలకువలను నేర్పిస్తూ వారికి ఆదర్శమైన ఉధ్యాయుడిగా సేవలను అందిస్తున్నారు. మంచి విద్య ఎవరినైనా మార్చగలదు, కానీ మంచి ఉపాధ్యాయుడు అన్నింటినీ మార్చగలడు అనే సామెతకి చారి అన్న ఉదాహరణ అని విద్యార్థులు చాలా ఘనం గా సన్మానిచ్చారు. ఒక వ్యక్తి జీవితం మీద ఉపాధ్యాయుని ప్రభావం ఈ బిందువు దగ్గర అంతమైందని ప్రకటించడం దాదాపు అసాధ్యం, మనిషి జీవితాన్ని శాసించేవి, మార్చేవి, భవిష్యత్ కు దోహదపడేవి విద్య, విజ్ఞానం . నేటితరం వారికి విద్యలోని శక్తిని తెలియజేసేవారే ఉపాధ్యాయులు. అలా వ్యక్తుల జీవితాలనీ, తద్వారా రేపటి సమాజాన్నీ తేజోమయం చేస్తారు. గురువులు. అలాంటి గురువు లో చారి ఒక్కరు అని కొనియాడారు. చారి మాట్లాడుతూ
%బజూంజూ% నిధి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇచ్చే ఈ శిక్షణ యువత సద్వినియోగం చేసుకొని ఐటి రంగంలో స్థిరపడాలని కోరారు.

## అత్యాచారం చేసిన నిందితున్ని ఉరితీయాలి



**ములుగు/నూగూరు వెంకటాపురం/సెప్టెంబర్ 5/అక్షరం న్యూస్:-**
ఆదివాసి మహిళను అత్యా చారం చేసిన మాగ్దుమ్ కు ఉరిశిక్ష విధించాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల అత్యవసర సమావేశంలో సతీష్ పాల్గొని మాట్లాడారు. జైనూర్ లో తన కుటుంబ సభ్యుల ఇంటికి వెళ్లేందుకు ఆటో ఎక్కిన ఆదివాసీ మహిళను నిర్మానుష్య ప్రాంతంలోకి లాకెళ్లి అత్యాచారం చేయడం దారుణం అన్నారు. విగత జీవిగా మారిందని నిర్ధారించు కొని అక్కడినుండి వెళ్ళిపోయారు. కొంత సమయానికి స్పృహ వచ్చి, కొన ఊపిరితో పోరాడుతూ హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుందన్నారు. ఇంతటి దారుణానికి ఒడిగట్టిన గిరిజనేతరుడు మాగ్దుమ్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ అత్యాచార కేసులు నమోదు చేసి వెంటనే ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేశారు. మాగ్దుమ్ కుటుంబాన్ని తక్షణమే మైదాన ప్రాంతానికి పంపివేయాలని రాష్ట్ర ప్రభు త్వాన్ని వేడుకున్నారు. నేడు జైనూర్ బందుకు ములుగు జిల్లా కమిటీ మద్దతు ప్రక టించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి మండల అధ్యక్షుడు తుర్స కృష్ణబాబు, కార్యద ర్శులు మడప సతీష్, కుర్సం శంకర్, తాటి అశోక్, మడకం రాజు, తాటి నాగరాజు, రఘు, మంజుల, శిరీష, ఆదివాసి యువతి యువకులు పాల్గొన్నారు.

## సయ్యద్ మదర్ సాబ్ చారిటబుల్ట్రస్ట్ ఆధ్వర్యంలో వరద ముప్పుకు గురైన రాకాసి తండా వరద బాధితులకు చేయూత..

**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 5 (అక్షరంన్యూస్)**
తిరుమలాయపాలెం: మున్నేరు వరద ప్రభావం తో సర్వం కోల్పోయి సహాయం కోసం ఎదురుచూస్తున్న అన్నార్తులను ఆదుకునేందుకు మానవతావాదులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఆదుకోవాలని ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీజ పిలుపునిచ్చారు. గురువారం మున్నేరు వరద ఉధృతికి ఇండ్లు మునిగి, నిత్యావసర వస్తువులు, బట్టలు, ఆస్తులు కోల్పోయి కట్టు బట్టలతో అనాధలుగా మిగిలిపోయిన తిరుమలాయపాలెం మండలం రాకాసితండా వాసులకు సయ్యద్ మదార్ సాబ్ చారిటబుల్ ట్రస్ట్, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ లు అండగా నిలిచాయి. గురువారం రాకాసి తండ వాసులకు జాయింట్ కలెక్టర్, తహసిల్దార్ చేతుల మీదుగా దుప్పట్లు, లుంగీలు, నైటీలు, టవల్సు లతో కూడిన కిట్లను పంపిణీ చేశారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ముందుకు వచ్చిన మదర్ సాబ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ ఇమామ్ వారి ప్రతినిధులను ఆమె ప్రశంసించారు. ఇలాంటి ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు ప్రభుత్వం మీదనే ఆధారపడకుండా స్వచ్ఛంద సంస్థలు చారిటబుల్ ట్రస్టులు ముందుకు వచ్చి ఆదుకోవాలని కోరారు. ఇబ్బందుల్లో ఉన్న తమను ఆదుకున్న ట్రస్ట్ సభ్యులకు తండావాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మహ్మద్ అఫ్జల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ, తిరుమలాయపాలెం మండలం ఎంపీడీవో మహమ్మద్ సిలార్, సాహెబ్ మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్, మండల నాయకులు పోట్ల కిరణ్, గుగ్గిళ్ళ అంబేద్కర్, తాడికొండ కిరణ్, జడల నగేష్, సయ్యద్ సైదా, ఇమామ్, షేక్ సైఫుద్దీన్, ఉపేందర్, జడల రమేష్ మండల యువజన నాయకులు దూదిమెట్ల వెంకట్, తిమ్మిడి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.




# భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో లేని వైద్యులు



**ఆటోలోనే ప్రసవించిన మహిళ**
భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 5/ అక్షరం న్యూస్ : భద్రాచలంలోని చప్పిడి దిగువ ఏరియాలో గల సంధ్య అనే మహిళ బుధవారంఅర్ధరాత్రి ప్రసవ నొప్పులు రావడంతో భద్రాచలం ప్రభుత్వాసుపత్రికి తరలించగావైద్యులు ఎవరూ లేరు కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. ఆ కాలనీకి చెందిన మహిళా నాయకురాలు రూపాశ్రీ చాలాసేపు ప్రయత్నించినప్పటికీ వైద్యులు ఎవరూ ఆసుపత్రికి రాలేదు. నొప్పులు వస్తున్నాయి వెంటనే చేయాలని చెప్పినప్పటికీ వారు వినలేదు కొత్తగూడెం తరలించాలని సూచించారు. దీంతో 1.30 సమయంలో మహిళ ఆటోలోనే ప్రసవించింది. గత కొన్ని రోజులుగా భద్రాచలం
ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు ఎవరు అందుబాటులో లేక చాలామంది ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్న మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 5/ అక్షరం న్యూస్ :**
రాములవారి దర్శనం అనంతరం గోదావరి ముంపు ప్రాంతాలను ఎంపీ సందర్శించారు, వీరి వెంట స్థానిక ఎమ్మెల్యే తెల్లంవెంకట్రావు ఉన్నారు, అనంతరం క్యాంపు కార్యాలయంలో పోరిక బలరాం నాయక్ ప్రెస్ మీట్ నిర్వహించి, భద్రాచలం స్థానికంగా ఉన్న పనులను గుర్తించి, కరకట్ట ఎత్తు పెంచే విధంగా కృషి చేస్తానని అన్నారు, పోలవరం ప్రాజెక్టుతో ముంపుకు గురవుతున్న కొన్ని గ్రామపంచాయతీలను కాపాడుకునే దిశలో, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అలాగే తెలంగాణ ముఖ్యమంత్రి తో కలసి నాలుగు వేల కోట్లు రూపాయలు ఆంధ్రప్రదేశ్ నుంచి రావాల్సి ఉన్న డబ్బును, కరకట్ట పటిష్టతకు ఉపయోగించి, భద్రాచల ప్రాంత ప్రజలకు సుభిక్షమైన పాలన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అందించాలని అన్నారు, భద్రాచలం ముంపుకి గురవుతున్న పరిస్థితిని, భవిష్యత్తులో ముంపుకి గురికాకుండా పోలవరం బ్యాక్ వాటర్ తో ఇబ్బంది లేకుండా, పటిష్టమైన కార్యక్రమం చేపట్టాలని అన్నారు, ప్రతి సంవత్సరం స్లూయిజ్లు వల్ల గోదావరి పట్టణ ప్రవేశించడం స్థానికంగా చాలా ఇబ్బందికరమైనవాతావరణం ఉండటంతో, అక్కడ స్థానిక ప్రజలు బలరాం నాయక్ కి, విన్నవించడం జరిగింది. అలాగే భద్రాచలం నుండి వెంకటాపురం వరకు రోడ్లు విస్తరణ కార్యక్రమం చేపట్టాల్సిన అవసరం ఉందని అన్నారు, దీనికి 30 కోట్ల రూపాయలు అవసరమవుతుందని, ఈఎంసి చీఫ్ ఇంజనీర్ దృష్టికి తీసుకువెళ్లి, ఈ పనిని భద్రాచలం టు వెంకటాపురం వరకు రోడ్లు విస్తరణచేసి రవాణాకు ఇబ్బంది లేకుండా చేయవలసింది బాధ్యత స్థానికంగా ఎంపీ ఎమ్మెల్యేలకు మాకు ఉందని వారు అన్నారు, అభివృద్ధి కార్యక్రమాలన్నీ తెలంగాణ రాష్ట్ర మంత్రి ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, భద్రాచల అభివృద్ధికి, భద్రాచల సీతారామచంద్ర స్వామివారిని టెంపుల్ సిటీగా తీర్చిదిద్దే పనిలో ముందుంటానని ఎంపీ ఎమ్మెల్యేలు ప్రెస్మీట్లో వివరణఇచ్చారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రంధాలయ చైర్మన్ భోగాల శ్రీనివాస్ రెడ్డి తాండ్రనరసింహారావు, కురిచేటి శ్రీనివాసు అన్నం రామిరెడ్డి రాచ మల్ల రాము సరేలే నరేష్ వసంతాల రాజేశ్వరి తుమ్మల రాణికుమారి బలుసు సతీష్ నవాబు దొడ్డిపట్ల కోటేష్ యూత్ కాంగ్రెస్ సుధీర్ చింతరాల చిన్ను, ఉబ్బా వేణు భజన సతీష్, మహమ్మద్ జిందా, ఉబ్బ వేణు కొంటిశెట్టి కృష్ణమూర్తి రత్నం రమాకాంత్ బంబోతుల రాజీవ్ ఓచిత్తాడి రామకృష్ణ, భూక్యారంగాబత్తుల తిరుపతయ్య బండారు నాగేశ్వరరావు, అనీఫ్ గాంధీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,

## రాకాసి తండా బంధంపల్లిలో యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు..

**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 5 (అక్షరంన్యూస్)**
తిరుమలాయపాలెం :ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్నటువంటి రాకాసితండా తో పాటు బంధంపల్లి, మరియు మండలంలోని ఇతర గ్రామాల్లో యుద్ధప్రాతిపదికన పారిశుధ్య చర్యలు, క్లోరినేషన్, సైడు కాలువల పునరుద్ధరణ, రోడ్లు శుభ్రపరచుట రోడ్ల పైన పడిన భారీ వృక్షాలు తొలగింపు, కూలిపోయిన గోడలు తొలగించడం వంటి పనులని చేయించారు. అదేవిధంగా శ్రీయుత అదనపు కలెక్టర్, స్థానిక సంస్థలు(శ్రీమతి పొడిశెట్టి శ్రీజ) మండలంలోని వర్షాలకు దెబ్బతిన్న గ్రామాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పివి రామకృష్ణ ఎంపీడీఓ సిలార్ సాహెబ్ , ఎంపీ ఓ సూర్యనారాయణ రెవిన్యూ ఇన్స్పెక్టర్లు వీరయ్య లహరి హెల్త్ సూపర్వైజర్ పి వినయ కుమారి ఏఎన్ఎం ఏఎన్ఎంలు ఆర్ సీత ఆశ రేణుక విజయ స్పెషల్ ఆఫీసర్ ఉదయశ్రీ పంచాయతీ కార్యదర్శులు వెంకటరమణ అనూష రమేష్ భాస్కర్ దీప్తి అంజయ్య పారిశుద్ధ్య కార్మికులు మేగడ సైదులు, నాగండ్ల పుల్లయ్య, కత్తుల బిక్షం, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

- పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు.
- మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి
- ఉపాధ్యాయుల కృషి ఫలితంగానే మెరుగైన ఫలితాలు
- విద్యాలయాల్లో మౌలిక వసతుల కల్పనలి
- ఉత్తమ సేవలు అందించిన 42 మంది ఉపాధ్యాయులకు సన్మానం
- ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో రామగుండం
- ఎమ్మెల్యే , జిల్లా కలెక్టర్ , అదనపు కలెక్టర్లతో కలిసి పాల్గొన్న పెద్దపెల్లి ఎమ్మెల్యే

**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్-5 అక్షరం న్యూస్**

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని లిపెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావులి అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ , జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె అరుణ శ్రీ , అదనపు కలెక్టర్ రెవెన్యూ జి శ్యాంప్రసాద్ లాల్ లతో కలిసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమం ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ తాను ఇంతగా ఎదగడానికి గురువులు నేర్పిన విద్యాబుద్ధుల కారణమని వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను అని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి నుంచి రాష్ట్రపతి హోదా వరకు ఎదిగిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించుకుంటున్నామని, మారుమూల ప్రాంతాల్లో విద్యార్థు తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను గుర్తించి వారిని సన్మానించడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఉపాధ్యాయ అవార్డు వచ్చిన ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. ఉపాధ్యాయులు ఈ పాఠశాల నాది ఈ విద్యార్థులు నా వారు అన్న భావనతో పనిచేసినప్పుడు విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపడుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు 12 వందల కోట్ల రూపాయలు వెచ్చిచ్చిందని అన్నారు.

ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నందున బాధ్యతాయుతంగా పనిచేయాలని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య మెరుగుపరిచే విధంగా చర్యలు చేపట్టాలని పాఠశాలలో ఎలాంటి అవసరాలు ఉన్న ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. సింగరేణి ద్వారా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరానికి నోట్ బుక్స్ అందించడం జరుగుతుందని అన్నారు. మహిళ ప్రభుత్వ జూనియర్ కళాశాలను రెండు కోట్ల రూపాయలతో మరమ్మత్తులు చేయడం జరుగుతుందని అదేవిధంగా జిల్లా కేంద్రంలో మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని పెద్దపెల్లి ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు తీసుకుంటున్న ఉపాధ్యాయులకు మరియు జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల అందరికీ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అభినందించారు, మన జిల్లాలో ఉపాధ్యాయులు చాలా బాగా పనిచేస్తున్నారని అదేవిధంగా



మునుముందు కూడా ఇలానే పనిచేయాలని కోరారు జిల్లా యంత్రాంగం ద్వారా పాఠశాలకు కావలసిన మౌలిక వసతులు కల్పించగలము కానీ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడం ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వయస్సు వారి విద్యా సామర్థ్యాలు మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్న తీరు ప్రశంసనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లిరామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్లి మాట్లాడుతూ, దేశంలో ప్రతి ఒక్క వ్యక్తి చదువుకోవాలి, చదువులో రాణించాలని, అత్యున్నత స్థాయిలో దేశాన్ని నడిపించాలని డాక్టర్. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయమని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు తమ వృత్తిలో రాణించాలంటే వృత్తిపట్ల శ్రద్ధ విద్యార్థులకు సులువుగా వేసే విధంగా విద్యాబోధన చేయాలని, విద్యార్థులకు చిన్న వయసు నుంచి మంచి అలవాట్లు నేర్పించాలని, నూతన విధానంలో విద్యాబోధన చేయాలని, చదువుతోపాటు క్రీడల్లో సైతం విద్యార్థులు పాల్గొనే దిశగా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని అన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన 42 మంది ఉపాధ్యాయులకు ముఖ్య అతిథులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డి . సి.ఇ.బి కార్యదర్శి వి. హనుమంతు ఎ.సి.జి.ఇ ఎం. రామ్ రెడ్డి సమగ్ర శిక్ష సమన్వయకర్త పి. ఎం. షేక్, ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ రావు పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్న.... మెదక్ పట్టణ బిఆర్ఎస్ కమిటీ

**మామిళ్ళ ఆంజనేయులు మెదక్ పట్టణ బి ఆర్ ఎస్ కన్వీనర్.....**



**మెదక్ బ్యూరో, సెప్టెంబర్05(అక్షరం న్యూస్):**

ఇటీవల ఖమ్మం జిల్లాలో వరద బాధితులను ఆదుకోవడానికి వెళితే మాజీ మంత్రి హరీష్ రావు సబితా ఇంద్రారెడ్డి పువ్వాడ అజయ్ కుమార్ జగదీశ్వర్ రెడ్డిల పై దాడి ప్రతిపక్షాలపై దాడి చేయడమంటే ప్రజాస్వామ్యం పై దాడి ప్రశ్నించే గొంతుల పై దాడి ఖమ్మం వరద బాధితులపై బీఆర్ఎస్ విస్తృతంగా పర్యటిస్తూ వరద బాధితులను ఆదుకుంటుంటే తట్టుకోలేని మంత్రులు రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై....ప్రజా వ్యతిరేకతను చూసి తట్టుకోలేకని ప్రతిపక్ష నాయకుల పై దాడి చేయించడం సిగ్గుచేటు దమ్ముంటే వరద బాధితులకు చనిపోయిన కుటుంబానికి 25 లక్షలు బాధితులకు ఐదు లక్షలు ఇచ్చి ఆదుకోవాలని బి ఆర్ ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. పట్టణ బీఆర్ఎస్ కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నాం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి నుండి దాడుల నైజాన్ని తీసుకొచ్చి అడ్డుకోవాలని చూస్తే ప్రజా ఉద్యమంతో తిరుగుబాటు చేస్తాం మెదక్ పట్టణ బిఆర్ఎస్ కమిటీ హెచ్చరిస్తున్నాం....

## పెర్క రమేష్ కుటుంబానికి ఆర్థిక చేయకనిచ్చిన పాత్రికేయులు

**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 05 అక్షరం న్యూస్**



ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన పెద్దపల్లి పట్టణానికి చెందిన సిటీ న్యూస్ రిపోర్టర్ న్యూస్ రీడర్ పెర్క రమేష్ కుటుంబ సభ్యులను గురువారం పలువురు పాత్రికేయులు ఆప్త మిత్రులు కలిసి పరామర్శించారు అలాగే 15 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు ఆర్థిక సహాయం చేసిన వారిలో తిర్రి సుధాకర్ గౌడ్ సిటీ న్యూస్ తూముల శ్రీనివాస్ ముద్దసాని సమ్మయ్య 10 టీవీ కత్తెర్ల తిరుపతి యాదవ్ టీ న్యూస్ తిర్రి శంకర్ గౌడ్ ప్రైమ్ 9 న్యూస్ వంశీ ఐ న్యూస్ సంకె రాజు మహా న్యూస్ అనకట్ల ప్రసాద్ 360 న్యూస్ శ్రీనివాస్ ఏపి 24 న్యూస్ తిరుపతి గౌడ్ బిగ్ టీవీ కుమార్ స్వతంత్ర న్యూస్ దుర్గం లక్ష్మణ్ సిటీ న్యూస్ అహ్మద్ సిటీ న్యూస్ సాయి సిటీ న్యూస్ అంజి 6 టీవీ శ్రీనివాస్ గౌడ్ ఎన్టీవీరాజు హెచ్ఎంటీవీ గోపి టివి5 కిషన్ నమస్తే తెలంగాణ కళ్యాణ్ సిటీ న్యూస్ వెంకటేష్ సివిఆర్ న్యూస్ రమేష్ టీ న్యూస్ సంతోష్ టీ న్యూస్ సతీష్ సాక్షి రాజు సాక్షి తొట్ల తిరుపతి యాదవ్ వి6 తదితరులు ఉన్నారు

## విశ్వభారతి విద్యాసంస్థలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులకు సన్మానం**

**ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ గారు**

**జ్యోతి నగర్ సెప్టెంబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**




విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని లిరామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అన్నారు.

గురువారం ఎన్టిపిసి విశ్వభారతి స్కూల్ లో జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో , రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగ హాజరై , సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమం ప్రారంభించారు. విద్యాసంస్థల కరస్పాండెంట్ బంధారపు యాదగిరి గౌడ్ నేతృత్వంలో జరిగిన ఈ వేడుకల్లో ఉత్తమ ఉపాధ్యాయులను ఎమ్మెల్యే సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు టీచర్ల వేషధారణలో ఆకట్టుకున్నారు. పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. టీచర్లను సత్కరించిన అనంతరం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ మాట్లాడుతూతాను ఇంతగా ఎదగడానికి గురువులు నేర్పిన విద్యాబుద్ధుల కారణమని వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను అని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి నుంచి రాష్ట్రపతి హోదా వరకు ఎదిగిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించుకుంటున్నామని, మారుమూల ప్రాంతాల్లో విద్యార్థు తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను గుర్తించి వారిని సన్మానించడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఉపాధ్యాయ అవార్డు వచ్చిన ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. ఉపాధ్యాయులు ఈ పాఠశాల నాది ఈ విద్యార్థులు నా వారు అన్న భావనతో పనిచేసినప్పుడు విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపడుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు 12 వందల కోట్ల రూపాయలు ఇచ్చింది అన్నారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం తిరుపతి గౌడ్ అధ్యాపక సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహంకాళి స్వామి అసిఫ్ పాషా భరత్ గౌడ్ కిషన్ రెడ్డి కత్తెర మల్ల రమేష్ మడిపల్లి మల్లేష్ కార్పొరేటర్లు ,వివిధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.



## గణేష్ ఉత్సవ సమితి 2024 అధ్యక్ష కార్యదర్శులు నియామకం

**అధ్యక్షులుగా కుర్మ సతీష్ కుమార్ కార్యదర్శిగా ఆరెల్లి జలంధర్ గౌడ్ కోశాధికారిగా పారిపల్లి చక్రపాణి**







**జ్యోతి నగర్ సెప్టెంబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పారిశ్రామిక ప్రాంతంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము మాదిరిగానే ఈ ఏడాది గణేష్ ఉత్సవ కమిటీ నూతన కమిటీని గురువారం నియమించారు. ఈ సంవత్సరం గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులుగా కురుమ సతీష్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా ఆరెల్లి జలంధర్ గౌడ్ కోశాధికారిగా వారి పల్లి చక్రపాణి నీ విశ్వహిందూ పరిషత్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతంలో భాగ్యనగర్ తరహాలో ఉత్సవ సమితి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కులాలకు వర్గాలకు రాజకీయ పార్టీలకు అతీతంగా అందరిని ప్రధాన చౌరస్తాలో ఏకం చేసి హిందూ సమాజాన్ని ఒకే వేదిక పైకి తీసుకురావడం ప్రతి సంవత్సరం జరుగుతుందని అందులో భాగంగా హిందూ సమాజం ఈ సంవత్సరం పెద్ద ఎత్తున ఉత్సవాలు శుభకరంగా జరుపుకోవడానికి అన్నివేళల అందుబాటులో ఉంటానని ఉత్సవాలలో ఎటువంటి ఇబ్బందులు జరగకుండా ఏదైనా సమస్యలు ఏర్పడిన ముందును ఉత్సవాలలో నడిపిస్తానని అధ్యక్ష కార్యదర్శులు తెలపడం జరిగింది హిందూ సమాజమంతా సుఖ సంతోషాలతో పండుగ జరుపుకోవాలని ఆశిస్తున్నామన్నారు స్థానిక రామగుండం కార్పొరేషన్ పాలకవర్గం అత్యవసరంగా వీధులలో రోడ్లు మరియు వీధి దీపాలు చెత్తాచెదారం తొలగించే కార్యక్రమాలు చేయాలని రామగుండం కార్పొరేషన్ లో గణపతి ఉత్సవాలపై కనీసం పాలకవర్గం శ్రద్ధ చూపెట్టడం లేదని అన్నారు సింగరేణి సంస్థ ఎన్టిపిసి సంస్థ మరియు ఆర్ఎఫ్సిఎల్ సంస్థలు ఉత్సవంలో భాగమై సహాయ సహకారాలు అందించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ విభాగ కార్యదర్శి అయోధ్య రవీందర్ ఈసంపల్లి వెంకన్న మ్యాడగోని రవిందర్ నేరేడు కొమ్మ వెంకటస్వామి పెన్నింటి శ్రీనివాసరెడ్డి మోడం సురేందర్ ముష్కి సంపత్ యాదవ్ బండ సమ్మన్న పొన్నం అంజయ్య కొండపర్తి లింగన్న అడిగొప్పుల రాజు పైతడి రాజు మునగాల సంపత్ మేడగోని అరవింద్ అనిరుద్ భరత్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఘన సన్మానం




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 05 అక్షరం న్యూస్:**

గురుపూజోత్సవం సందర్భంగా రామగిరి మండలం కల్వచర్లలోని జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాల ప్రధానాచార్యులు టి. శోభన్ రావు, చంద్రశేఖర్ రెడ్డి లతో సహఉపాధ్యాయులను కాటన్ శాలువాలు(టవాల్లు)తో ఘనంగా సన్మానించిన గ్రామ కాంగ్రెస్ నాయకులు.

పాఠశాల ఆవరణలో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలతో పూజచేసి, గురువుల గొప్పతనం తెలియజేస్తూ, గురువే దైవం అని, విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పి జ్ఞానాన్న అందించే గురువులు దైవ సమానులని కొనియాడుతూ, ఉపాధ్యాయులందరికి కాటన్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు. కల్వచర్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలిపాక సారయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంట పద్మ, జడ్పీటీసి గంట వెంకటరమణరెడ్డి, మాజీ యంపిటీసి కొట్టె సందీప్, మాజీ ఉపసర్పంచ్ ముచ్చకుర్తి శ్రీనివాస్, గ్రామ కాంగ్రేస్ నాయకులు కాట రాజేందర్ గౌడ్, రేండ్ల క్రిష్ణమూర్తి, ఆసం రాజు, వేముల శ్రీనివాస్, మేకల మారుతి, బంకు మల్లేష్ గౌడ్, కంది మహేష్, తదీతరులు, పాఠశాల విద్యార్థినివిద్యార్థుల పాల్గొన్నారు

## మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో టీచర్స్ డే వేడుకలు

**పెద్దపల్లి రూరల్ సెప్టెంబరు 5 అక్షరం న్యూస్**



భారతదేశ మొదటి ఉపరాష్ట్రపతి అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గారి జయంతిని పురస్కరించుకొని మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో టీచర్స్ డే ని ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా కళాశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అందరూ కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఎడవల్లి నవత గారు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తొడుపునూరి శ్రీనివాస్డిప్లమా ఇంజనీరింగ్ ఎంబీఏ విభాగాధిపతులు జయంత్ రెడ్డి ఉపేందర్ మనోజ్ సదానందం సంతోష్ శ్రీధర్శశికాంత్ హర్షియా ఇజాజ్అకౌంట్స్ ఆఫీసర్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూసమాజానికి గురువుల యొక్క పాత్ర ఎంతో ముఖ్యమైనదని ఈ టీచర్స్ డే నిర్వహణకు తోడ్పడిన యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులను అభినందించారు మరియు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు

### సీజనల్ వ్యాధులు ప్రబలకుండా

# ప్రజలు జగ్రత్తలు పాటించాలి

### హెల్త్ క్యాంపును సందర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్ :కాపు సీతాలక్ష్మి



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ సెప్టెంబర్.05/ అక్షరం న్యూస్**

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జగ్రత్తలు పాటించాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి సూచించారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 16 వ వార్డు న్యూ గొల్లగూడెం నందు గురువారం వార్డు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వైద్య శిబిరం కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ యొక్క వైద్య శిబిరాన్ని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతలక్ష్మి సందర్శించి ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చుట్టుపక్కల ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని ,డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలకుండా మనల్ని మనమే కాపాడుకోవాలని పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి, ఏఎన్ఎం అనురాధ, ఆశ వర్కర్ ప్రశాంతి, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 05 / అక్షరం న్యూస్**

రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన కర్తవ్యమని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలకు సమాన ప్రాధాన్యతతో అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. గురువారం నార్సింగ్ మున్సిపాలిటీలోని వట్టినాగులపల్లి, ఖానాపూర్, గౌలిదొడ్డి, గండిపేట్, కోకాపేట్ వార్డులలో రూ.11.60 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నార్సింగి మున్సిపాలిటీలో సుస్థిర అభివృద్ధి సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఎవరికి ఎలాంటి సమస్యలు లేకుండా చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, కౌన్సిలర్లు, పార్టీ సీనియర్ నాయకులు, కమిషనర్, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ డిసికి వ్యతిరేకంగా ధర్నా చేసిన మున్సిపల్ సిబ్బంది



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 05 / అక్షరం న్యూస్ :**

రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ వేధింపులు రోజురోజుకి పెరిగిపోతున్నాయని బిల్ కలెక్టర్లు ధర్నా చేపట్టారు. అందులో భాగంగా కార్యాలయం ఎదుట డిప్యూటీ కమిషనర్ కు వ్యతిరేకంగా వారు నినాదాలు చేశారు. మున్సిపల్ డీసీ రవికుమార్ అనర్హుడని, వేరే శాఖకు బదిలీ చేయాలని మున్సిపల్ సిబ్బంది డిమాండ్ చేశారు. ఈ మేరకు డిప్యూటీ కమిషనర్ పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు. ఈ మేరకు డీసీని ప్రశ్నిస్తే సక్రమంగా సమయానికి ఉద్యోగం చేయమని చెప్పినందుకే తనపై ఆరోపణలు చేస్తున్నారని మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ స్పష్టతనిచ్చారు.

## టిజి జెన్కోలో దీర్ఘకాలం గా పెండింగ్ లో ఉద్యోగుల బదిలీలను పునరుద్ధరించండి

### విద్యుత్ ఉద్యోగుల సమస్యలను టిజి జెన్కో డైరెక్టర్ అజయ్ ను కలిసి వినతిపత్రం అందజేసిన టిఆర్ వీకే ఎస్ నాయకులు



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /సెప్టెంబర్.05/ అక్షరం న్యూస్**

టిజి జెన్కోలో దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల బదిలీలను పునరుద్ధరించాలని, విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని టిజి జెన్కో డైరెక్టర్ అజయ్ ను కలిసి టిఆర్. వీకే.ఎస్ రాష్ట్ర నాయకులు కే వి. జాన్సన్ , కోడూరి ప్రకాష్ , ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేష్ వినతిపత్రం అందజేసారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ టిజి జెన్కో లో యాదాద్రి ఉద్యోగుల బదిలీలు, ఫోర్ మెన్ ఉద్యోగులను విల్లింగ్ నెస్ ద్వారా కేటిపిఎస్, సీఈటీడీ ,బిటిపిఎస్ ప్రాంతాలకు పంపి న్యాయం చేయాలని ,ఆఫీసు సబార్డినేట్ నుండి జేపీఏ కన్వర్షన్, జేపీఏ/పిఏ కేడర్ నుండి జూనియర్ అసిస్టెంట్ క్యాడర్ కన్వర్షన్ కూడా పెండింగ్లో ఉన్నాయని,ఓ అండ్ ఎం కార్మికులకు , ఉద్యోగులకు పదోన్నతలకు సంబంధించి డిపిసి లు కూడా చాలా కాలం నుండి పెండింగ్ లో ఉన్నాయని, ఈ పీఎఫ్ టు జిపిఎఫ్ ,ఆర్టిజన్ ఉద్యోగుల పదోన్నతులు, వివిధ జనరేటింగ్ స్టేషన్ల , హైడల్ స్టేషన్ల నందు శాంక్షన్ పోస్టులు, తదితర సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించిన సిఎండి త్వరలో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. వారి వెంట కమలాకర్ , కరెంటు రావు , శ్రీధర్ గౌడ్ , నరేంద్ర పాల్ , రఘోత్తం , రాములు , విశాల్ , శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్‌కు మరమ్మతులు వద్దు.. నూతన భవనాలకు అంచనాలు సిద్ధం చేయండి

### ఆర్టీసీ కార్మికుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళతా కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

### కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండును సందర్శించి పరిశీలించిన ఎమ్మెల్యే



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ సెప్టెంబర్.05/ అక్షరం న్యూస్:**

కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండు మరియు భవనాలు పూర్తిగా శిథిలావస్థకు చేరాయని, దీన్ని మరమ్మత్తులు చేయడంవల్ల సమస్య పునరావృతం అయ్యేపరిస్థితులు నెలకొటాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండును గురువారం అయన సందర్శించారు. శిథిలావస్థకు చేరిన భవన సముదాయంపై ఆందోళన వ్యక్తం చేశారు. అందుతున్న సేవలు, బస్టాండు ఆవరణలో సౌకర్యాలను ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా కూనంనేని మాట్లాడుతూ యాభై ఏండ్లక్రితం నిర్మించిన నిర్మాణం కావడంతో పూర్తిగా శిథిలావస్థకు చేరిందని, ప్రమాదాలు జరిగే పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. తాత్కాలిక మరమ్మత్తులతో నిధులు వృధాకావడం మినహా ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. అక్కడి నుంచే ఆర్టీసీ సీఈ, ఈఈతో ఫోన్లో మాట్లాడి నూతన భవనాల నిర్మాణాన్ని ప్రతిపాదనలు, అంచనాలు సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వంతో, ఆర్టీసీ ఉన్నతాధికారులతో చర్చించి నూతన భవనాల నిర్మాణంకోసం వత్తిడి తెస్తానని తెలిపారు. బస్టాండు పరిసరాలను శుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. బ్రీత్ ఎనలైజర్ మిషన్ల లోపాలవల్ల సిబ్బంది ఇబ్బందులకు గురి అవుతున్నారని, దీన్ని తక్షణ రద్దు చేయాలనీ, కార్మికులను క్రమబద్దీకరించి, ప్రయాణికుల రద్దీ దృష్ట్యా సర్వీసులను పెంచాలని తదితర అంశాలపై ప్రభుత్వంతో చర్చిస్తానని తెలిపారు. సర్వీసులను పెంచాలని, గతంలో రద్దైన హైదరాబాద్ సర్వీసులను పునరుద్దరించాలని, కొత్తగూడెం డిపోకు మంజూరై ఇతర ప్రాంతాలకు మళ్లించిన లహరి, కొత్త డీలక్స్ బస్సులను, డిప్యూటేషన్ పై పంపిన సిబ్బందిని తిరిగి రప్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట ఆర్ఎం సరిరాం, డిఎమ్ దేవేందర్ గౌడ్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు కందుల భాస్కర్, సిపిఐ నాయకులు మాచర్ల శ్రీనివాస్ తదితరులు వున్నారు.

## నవ యువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం



### – డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 05 / అక్షరం న్యూస్ :**

ఉపాధ్యాయుడిగా, ఉప రాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ఎనలేని సేవలను అందించారని నవయువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి, ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డిలు అన్నారు. గురువారం దేశ మొదటి ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని నవయువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మైలార్‌దేవ్ పల్లి డివిజన్ పద్మశాలిపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులకు శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రపతిగా ఎదిగి ఎంతోమందికి ఆయన ఆదర్శంగా నిలిచారన్నారు. ప్రతి విద్యార్థి రాధాకృష్ణన్ ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో యూత్ క్లబ్ సహాయ కార్యదర్శి కొంపల్లి జగదీష్, సాంస్కృతిక కార్యదర్శి జి శ్రీనివాస్, బొల్ల శ్రీనివాస్, ప్రధాన ఉపాధ్యాయుడు దాసరవి తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 05 / అక్షరం న్యూస్ :**




ఉపాధ్యాయులు సమాజంలో విద్యార్థులను తీర్చిదిద్ది సమాజ శ్రేయస్సులో భాగస్వాములు అవుతారని మణికొండ మున్సిపాలిటీ కౌన్సిలర్ రామకృష్ణా రెడ్డి అన్నారు. గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని మణికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయులను వారు ముఖ్య అతిథులుగా హాజరై సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎలాంటి స్వార్థం లేకుండా విద్యార్థులను తీర్చిదిద్దేది ఒక్క ఉపాధ్యాయుడే అని వ్యాఖ్యానించారు. విద్యార్థులు ఎంత ఎత్తుకు ఎదిగినా మొదటి మెట్టు మాత్రం ఎక్కించేది ఉపాధ్యాయులే అని కొనియాడారు. జీవితంలో ఎదిగే క్రమంలో ఎన్ని వడిదుడుకులు ఎదుర్కొన్న, ఎంత స్థాయికి ఎదిగిన మన ఉపాధ్యాయులను మాత్రం మరువవద్దని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులకు మధ్యాహ్న భోజనం, స్వీట్స్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, ఎల్ఐసి ప్రసాద్, విటల్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిరంజన్, మున్సిపాలిటీ నాయకులు బుద్దోలు శ్రీరాములు, మున్సిపాలిటీ కోఆప్షన్స్ సభ్యులు సిద్ధప్ప, రవికాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శివరామిరెడ్డి, ఎరుపుల కుమార్, శ్రావణ్, గంగాధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలి



### బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ అక్షరం న్యూస్/ 5 సెప్టెంబర్:**

కొత్తగూడెం ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో విద్యాహక్కు చట్టాన్ని పాటించకుండా నర్సరీ నుండి పదవ తరగతి వరకు ప్రభుత్వ నిభందలను పూర్తిగా కాలరాస్తూ పేద,మధ్యతరగతి తల్లిదండ్రుల నుంచి అక్రమంగా లక్షల రూపాయలు ఫీజుల వసూలు చేస్తున్నారని,అట్టి పాఠశాలలపై అదేవిదంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలపై విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ కొరవడిందని అంతే కాకుండా నిభందలకు విరుద్ధంగా అనుమతులు ఇస్తున్న విద్యాశాఖ అధికారులపై తెలంగాణ రాష్ట్ర విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ మరియు యాంటి కరప్షన్ బ్యూరో ద్వారా పూర్తి స్థాయిలో విచారణ జరిపించి ప్రైవేట్ పాఠశాలలపై మరియు వారికి సహకరిస్తున్న విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇదే విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈరోజు లేఖ రాసినట్టు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జునరావు,జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్,వినయ్,సోను,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కిన్నెరసాని వాగులో చిక్కుకున్న వ్యక్తులను క్షేమంగా బయటకు తీసుకొచ్చిన రెస్క్యూ టీం

### కలెక్టర్ చొరవతో డ్రోన్ ద్వారా ఆహారం అందజేత.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ/ అక్షరం న్యూస్/ 5 సెప్టెంబర్:**

పాల్వంచ దంతెలబోర వద్ద కిన్నెరసాని వాగులో చిక్కుకుపోయిన వ్యక్తులకు బయటకు తీసుకొచ్చేందుకు జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆదేశాల మేరకు రెస్క్యూ ఆపరేషన్స్ కోసం ప్రత్యేక డ్రోన్ ను వినియోగించి ఆహారపదార్థాలు, మంచినీటి విజయవంతంగా అందజేశారు. బుధవారం పశువులను కాసేందుకు వెళ్లిన ఏడుగురు వ్యక్తుల్లో ఆరుగురు తిరిగి క్షేమంగా బయటకు తీసుక రాగా, జారే సాయి ఒకరు గల్లంతయ్యారు. సాయి ఆచూకీ కోసం ఐదుగురు వెళ్లగా ఆ సమయంలో కిన్నెరసాని గేట్లు ఎత్తగా వారు సైతం వాగు మధ్యలో చిక్కుకుపోయారు. వారందరికీ మొదట డ్రోను సహాయంతో ఆహారం, మంచినీటిని అందజేశారు. వారిని క్షేమంగా బయటికి తీసుకొచ్చేందుకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయి. అయితే జిల్లా కలెక్టర్ స్పందించి కిన్నెరసాని, కేటిపిస్ అధికారులతో మాట్లాడి కిన్నెరసాని ప్రవాహం ఇన్ఫ్లో,ఔట్ ఫ్లో అంచనా వేసి గేట్లు దించాలని సూచించారు. అధికారులు వెంటనే స్పందించి గేట్లు దించడంతో నీటి ఉధృతి దీంతో వారందరినీ క్షేమంగా బయటికి తీసుకొచ్చారు. ఈ విషయం మొదట తెలుసుకున్న వెంటనే అక్కడికి చేరుకొని కొత్తగూడెం, భద్రాచలం ఆర్డీవోలు మధు, దామోదర్ రావు, పాల్వంచ తహసిల్దార్, సిఐలు వాగులో చిక్కుకున్న వారు బయటకు వచ్చేంతవరకు నిరంతరం పర్యవేక్షణ చేశారు.

## రైతుల ఇండ్లకు వెళ్లి వివరాలు సేకరిస్తున్న వ్యవసాయ అధికారులు



**కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/సెప్టెంబర్5/అక్షరంన్యూస్:**
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మే రకు వ్యవసాయ అధికారులు రుణమాఫీ కానీ రైతుల ఇళ్లకు వెళ్లి రైతుల వివరాలను సేకరిస్తున్నారు ఇందులో భాగంగా గురువా రం సోమార్పేట్ మల్లయపల్లి మాచాపూర్ ఎల్లారెడ్డి తదితర గ్రామాలలో వ్యవసాయా ధికారులు రైతుల కుటుంబ సభ్యుల నిర్ధార ణ సర్వే నిర్వహించారు ఈ సర్వేలో సహా య వ్యవసాయసంచాలకులు లక్ష్మీప్రసన్న మండలవ్యవసాయఅధికారి అనిల్ కుమా ర్ ఏఈఓ లు రాజా గౌడ్ ముఖిద్ రవీందర్, సతీష్ తదితరులు రైతులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే: జాజాల సురేందర్



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 5/అక్షరంన్యూస్:**
గాంధారి మాజీ ఉపసర్పంచ్ కొమ్ముల రమేష్ తల్లి ఇటీవల మృతి చెంద గా గురువారంఎల్లారెడ్డినియోజకవర్గమాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ వారిఇంటికి వె ళ్లి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతినితెలిపారుఅనంతరం గాంధారి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ స ర్పంచ్ సత్యంసతీమణి అనారోగ్యంతో చికి త్స పొంది ఆసుపత్రి నుండి ఇంటికి చేరుకు న్న విషయాన్ని తెలుసుకొని వారి ఇంటికె ళ్ళి బాధితురాలిని కుటుంబ సభ్యులను ప రామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలు సుకున్నారు ఈకార్యక్రమంలో ఆయన వెం ట బీ ఆర్ఎస్ మండల నాయకులు ప్రజాప్రతినిధులుకార్యకర్తలుతదితరులు ఉన్నారు

## మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దు వాడబలిజ రాష్ట్ర అధ్యక్షులు దామోదర్

**ములుగు/నూగూరు వెంకటాపురం/సెప్టెంబర్ 5/ అక్షరం న్యూస్:-**



రాగల నాలుగు రోజులు ములుగు,భద్రాద్రి కొత్త గూడెం,భూపాలపల్లి,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉరుములు పిడుగులతో కూడిన భారీ,అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతా వరణ శాఖ ఆరంజ్ అలర్ట్ జారీ చేసిన నేప థ్యంలో మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దని వాడబలిజ రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్ తెలిపారు.బంగాళాఖాతంలో ఏర్పడే అల్పపీడన ద్రోని ప్రభావంతో ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భారీ ఎత్తున వర్షాలు కురుస్తాయని అన్నారు.ప్రజలు అత్యవసర వైద్య సహాయ నిమిత్తం తప్ప బయ టకు రావద్దని అన్నారు.పశువుల కాపర్లు వాగు లు,వంకలు దాటి వెళ్లరాదని సూచించారు.చిన్న పిల్లలను నీటి గుంటలు,విద్యుత్ స్తంభాల వద్దకు వెళ్లకుండా చూడాలన్నారు.అధికారులు అందిం చే వాతావరణ సమాచారాన్ని తెలుసు కుంటూ.. సలహాలు,సూచనలను పాటిస్తూ స్వీయ రక్ష ణలో ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా ధర్మారం రాజిరెడ్డి

### జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అవార్డు గన సన్మానం



**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/సెప్టెంబర్ 5(అక్షరం న్యూస్)**
గంభిరావుపేట మండలం లిగన్నపేట జి.ప.ఉ.పాఠశాల లో భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న ధర్మారం రాజిరెడ్డి ఉపాధ్యాయునికి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుని గా ఎన్నికై జిల్లా కలెక్టర్,జాయింట్ కలెక్టర్ మరియు జిల్లా విద్యాధికారి ఆధ్వర్యంలో అవార్డు అందుకొన్నార్.పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎస్.గంగారం మరియు ఉపాధ్యాయ బృందం రాజిరెడ్డి ని అభినందించరు.గత30 సంవత్సరాల పైగా తన సేవా కాలంలో ఎందరినో ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దిన శ్రీ ధర్మారం రాజిరెడ్డి సేవలు ఎనలేనివని పాఠశాల ఉపాధ్యాయులు కొనియాడరు.ఇ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయ బృందం పాల్గొనరు.

# మున్నేరు పరీవాహక ప్రాంతాల్లో సాధారణ





### పరిస్థితి తీసుకొచ్చేందుకు అధికారులు, మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తూ సహాయ చర్యలను ముమ్మరం చేస్తున్నాం..

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 5 (అక్షరంన్యూస్)**
మున్నేరు పరీవాహక ప్రాంతాల్లో సాధారణ పరిస్థితి తీసుకొచ్చేందుకు అధికారులు, మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తూ సహాయ చర్యలను ముమ్మరం చేశామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలంలోని కరుణగిరి, సాయినగర్, ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ కాలనీ, ఖమ్మం నగరంలోని బొక్కలగడ్డ, మంచికంటినగర్, జలగంనగర్, వెంకటేశ్వర నగర్ మున్నేరు వరద ప్రదేశాలలో కొనసాగుతున్న సహాయక పనులను కలెక్టర్ పర్యవేక్షించారు. వర్షం బీభత్సం కు కూలిన ఇళ్లు, పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లు, బురదమైన కాలనీలలో కూడా అధికారులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ నష్టం అంచనాను కలెక్టర్ గమనించారు. కాలనీలలో వరద బాధితులకు నిత్యావసర సరుకులు కలెక్టర్ పంపిణీ చేశారు. గత రెండు రోజులుగా అధికారులతోపాటు స్వచ్ఛంద సంస్థలు ఆధ్వర్యంలో వరద బాధితులకు అందిస్తున్న సేవా కార్యక్రమాలలో పాల్గొన్ని పండ్లు అందించారు. ప్రజలతో మాట్లాడుతూ .. వరద ప్రాంతాలు పూర్వ పరిస్థితిని తెచ్చేందుకు వివిధ ప్రాంతాల నుంచి పంచాయతీ ట్యాంకర్లతో నీరు సరఫరా చేస్తున్నామని చెప్పారు. వరద ప్రభావం లేని వేర్వేరు గ్రామాల నుంచి రప్పించిన పారిశుధ్య సిబ్బంది కూడా సహాయక పనులలో పాల్గొంటున్నారని తెలిపారు. బయటి ప్రాంతాల నుంచి రప్పించిన వారికి కూడా రిలీఫ్ క్యాంపుల్లోనే వసతి, భోజన సౌకర్యాలనూ ఏర్పాటుచేశామని చెప్పారు. ఒకవైపు వర్షం అప్పుడప్పుడు పడుతున్న పారిశుధ్య కార్మికులు తమ విధుల్లో నిమగ్నమయ్యారు. డోజర్ల ద్వారా రోడ్లపై



పేరుకుపోయిన బురదను శుభ్రపరచడం, ట్యాంకర్ల ద్వారా నీళ్లు జల్లడం, అంటువ్యాధులు వ్యాపించ కుండా బ్లీచింగ్ పౌడర్, దోమల ప్రభావం లేకుండా ఫాగింగ్ లాంటి చర్యలు చేపడుతున్నారని కలెక్టర్ వివరించారు. ఇంతకుముందెన్నాడూ ఈ స్థాయిలో వర్షం పడలేదని. మున్నేరు వరదలతో ఉపశమనం కలుగుతున్న ప్రాంతాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు. బొక్కలగడ్డ, మంచికంటినగర్ నందు జరుగుతున్న విద్యుత్ మరమ్మత్తు పనులను ఆయన పరిశీలించారు.

## సీఎంరేవంత్ రెడ్డితో ఐబీఎం వైస్ ప్రెసిడెంట్ భేటీ



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 5/అక్షరం న్యూస్:**
హైదరాబాదులో జరుగు తున్న గ్లోబల్ సదస్సులో గ్లోబల్ సమ్మిట్ 2024 ప్రాంగణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఐబీఎం వైస్ చైర్మన్ డాని యల్ కాంబ్ గురువారం మర్యాదపూర్వ కంగా భేటీఅయ్యారు ఈ సందర్భంగా వా రు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ భవిష్యత్తు నూతన ఆవిష్కరణల అన్వేషణ తదితర అంశాలపై చర్చించారు.తెలంగాణ రాజధా ని హైదరాబాద్ శివారు ఫ్యూచర్ సిటీలో 200ఎకరాల ప్రాంగణంలో అధునాతన ఏ ఐసిటీని నిర్మిస్తోన్న విషయాన్ని ఈ సంద ర్భంగా ముఖ్యమంత్రి ప్రస్తావించారు ఫ్యూ చర్ సిటీని ఏఐ రాజధానిగా తీర్చిదిద్దాలనే తెలంగాణ ప్రభుత్వ ప్రణాళికల పట్ల ఐబీ ఎంవైస్ ప్రెసిడెంట్ ఆసక్తి కనబరిచారుఈ సమావేశంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దు ద్దిళ్ల శ్రీధర్ బాబు ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఉన్నతాధి కారులు ఐబీఎం ప్రతినిధులు పాల్గొన్నారు

## ఖమ్మం మున్నేరు వరద ముంపు

### ప్రాంతాల సహాయక చర్యలో పాల్గొన్న తల్లాడ మండల అధికారులు..



**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 5 (అక్షరంన్యూస్)**
ఖమ్మం మున్నేరు వరద ముంపు ప్రాంతాల సహాయక చర్యలకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశాలనుసారంగా తల్లాడ మండల అధికారులు పారిశుధ్య సిబ్బంది ఇంటిలోని వీధులను బురద చెత్త నుండి తొలగించేందుకు పారిశుద్ధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీఓ కొండపల్లి శ్రీదేవి ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు పని చేస్తున్నారు. పారిశుధ్య పనులు లో గొల్లగూడెం అన్నారుగూడెం మల్లవరం కార్యదర్శులు వేణు, యాకయ్య, సురేష్, పలు గ్రామాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత వృద్ధప్యా వైద్య శిబిరం



**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/సెప్టెంబర్ 5(అక్షరం న్యూస్)**
గంభీరావుపేట మండల కేంద్రంలో యునాని ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రములో ఉచిత వృద్ధప్యా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పేషెంట్లకు వైద్యులు పరీక్షలు నిర్వహించి,మోకాళ్లు,మెడ తదితర నొప్పులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోన్నారు.ఈ మందుల వాడకం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని డాక్టర్ సౌమిని తెలిపారు.ఈ కార్యక్రమంలో యునాని కేంద్రం ఆధ్వర్యంలోని వృద్ధాప్య వైద్య శిబిరం కండక్ట్ చేయడం జరిగినది. డాక్టర్ సౌమిని (మెడికల్ ఆఫీసర్),నీరటి తిరుపతి (జిల్లా ప్రోగ్రాం మేనేజర్ ),శ్రీనివాస్ (ఫార్మసిస్ట్ ),సరోజ (యస్.ఎన్.ఓ),యోనిస్ (పి.టి యస్), ఏఎన్ఎం ఆశ వర్కర్లు మరియు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## పనులను పర్యవేక్షించిన ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్, నాయకులు



**కొత్తగూడెం సెప్టెంబర్ 5/అక్షరం న్యూస్:**
కొత్తగూడెం ఏరియా సి.టి.ఎల్ పక్కన నిర్మితమై పనులు జరుగుతున్న ఏరియా వర్క్ షాప్ ను కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ నాయకులతో కలిసి సందర్శించారు నూతనంగా నిర్మించిన వర్క్ షాప్ నందు ఉద్యోగులకు అవసరమైన క్యాంటీన్ ఏర్పాటు చేయాలని ఉద్యోగుల సన్మాన కార్యక్రమాలు మరియు సింగరేణి సంస్థ యొక్క కార్యక్రమాలు నిర్వహించడానికి స్టేజ్ నిర్మించాలని డ్రైనేజీ సంబంధించిన కాలువలు ఏర్పాటు చేయాలని అలాగే హెవీ వెహికల్స్ (ఎస్కార్ట్ మరియు ఎలక్ట్రికల్ టవర్ వ్యాగన్) ప్రైవేట్ వెహికల్స్ పార్కింగ్ చేయడానికి షెడ్డు ఏర్పాటు చేయాలని మంచినీళ్లు త్రాగడానికి ఆరో ప్లాంట్ రూము కార్ షెడ్ ఏర్పాటు చేయాలని అలాగే ఉద్యోగులకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందించాలని .ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ పైన పేర్కొన్న ఉద్యోగులకు అత్యవసరమైన పనులకు సంబంధించి అధికారులతో మాట్లాడడం జరిగిందని అలాగే కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లి వారితో మాట్లాడి పనులు పూర్తి చేసే విధంగా చూస్తామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో చీఫ్ ఆర్గనైజేషన్ సెక్రటరీ ఎస్కే గౌస్, ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాష, బ్రాంచ్ కార్యదర్శి ఎం.అశోక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఐమన్స్, నాయకులు నాగమోహన్ఎస్.జయరాజ్,వెంకటస్వామి,గోగ్గెల శ్రీనివాస్, బింగి గోపాల్, శ్రీమన్నారాయణ, మహమ్మద్ గౌస్, జడల చంద్రశేఖర్, చందులాల్, బాబుదీన్, కిరణ్ కుమార్, నరేష్, ఖాజా పాషా, కొప్పుల కుమార్, ఎస్.కే.రియాజ్, రహ్మాన్, ఉద్యోగులు, కార్యకర్తలు,మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ యూనివర్సల్లో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు ...



**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 5 (అక్షరంన్యూస్)**
తల్లాడ యూనివర్సల్ విద్యాలయంలో గురువారం ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ టీ కే ప్రసన్నన్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న ప్రతి ఒక్క విద్యార్థులను మంచి ఒక భారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు పాఠశాల ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని ఉత్తమ ఉపాధ్యాయులకు, శాలువాలతో బహుగరించి షీల్డ్ లు అందజేశారు. హై స్కూల్ విభాగంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా మనిషా, ప్రైమరీ విభాగంలో ఎం రమాదేవి, ప్రీ ప్రైమరీ విభాగంలో వెంకటమను ఎంపిక చేసి వారిని సన్మానించారు . ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మేరీ సోఫియా, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ యాకోబ్ సార్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ మోహన్ సార్, రమేష్ సార్, అరుణ,నాగమణి,సమత, సిరి బీజాంబి, కృష్ణవేణి, రోహిణి, శ్రావణి, లావణ్య, రాము, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జన్నారం పోలీస్ స్టేషన్ పరిధి సమస్యాత్మక గ్రామాలను సందర్శించిన సీపీ

## ఎట్టి పరిస్థితుల్లోనూ పుకార్లు, వదంతులు నమ్మవద్దు: పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,





**జ్యోతి నగర్ సెప్టెంబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ జన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., జైనూర్ లో జరిగిన అల్లర్ల నేపథ్యంలో కమీషనరేట్ పరిధిలో ఆదివాసీ గూడాలు కలవు. ఎక్కడ ఎలాంటి అవంచానియా సంఘటనలు జరగకుండా, లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు భాగంగా కవ్వాల్, లోతోర్రే, దేవుని గూడా, కిష్టా పూర్ గ్రామాలను సందర్శించి ప్రజలు యువత మరియు గ్రామ పెద్దలతో, ఆదివాసీ సంఘాల నాయకులతో మాట్లాడడం జరిగింది. ప్రజలందరూ సంయమనం పాటించాలని సూచించారు. ఏదైనా సమస్య ఉంటే అధికారులు దృష్టికి తీసుకురావాలని కమిషన్ పరిధిలో ఏ పోలీస్ స్టేషన్లో అయినా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అలా కాకుండా ధర్నాలు రాస్తారోకోలు కి పాల్పడడం చట్టాన్ని చేతిలోకి తీసుకొని గొడవలకు అల్లర్లకు పాల్పడడం చేస్తే చట్టపరమైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వదంతులు నమ్మవద్దని సూచించారు. ప్రస్తుతం ప్రశాంత వాతావరణంలో జైనూర్ ఉందని తెలిపారు. సోషల్ మీడియా నందు వదంతులను వ్యాప్తి చేసే వారిపై మరియు గ్రూప్ అడ్మిన్ లపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఇప్పటివరకు ప్రజలందరూ పోలీసు వారికి సహకరిస్తున్నారని భవిష్యత్తులో కూడా ఇదే విధంగా సహకరించాలని కోరారు.సిపి వెంట ఆర్ఐ లు సంపత్, వామన మూర్తి, ఎస్ఐ జన్నారం రాజవర్ధన్ ఉన్నారు.

# సీ.ఈ.ఆర్ క్లబ్ సెక్రటరీ గా బెల్లం



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 05 అక్షరం న్యూస్:**

ఆర్జీ-3 డివిజన్ సెంటినరీ కాలనీ లోని సీ.ఈ.ఆర్ క్లబ్ సెక్రటరీ గా బెల్లం శ్రీను ను గురువారం యాజమాన్యం నియమించింది.ఈయన సివిల్ సూపర్ వైజర్ గా విధులు నిర్వహిస్తున్నారు.బెల్లం శ్రీను నియామకం పట్ల పలువురు హర్షం వెలిబుచ్చారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం



**-జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు -సన్మానం చేసిన లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి**

**చొప్పదండి కరీంనగర్ సెప్టెంబర్ 05 (అక్షరం న్యూస్ )**

గురువారం రోజున చొప్పదండి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను బోధించే 14 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా లయన్స్, ఆఫ్ చొప్పదండి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు . ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు మహేశుని మల్లేశం మాట్లాడుతూ చొప్పదండి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తును అందించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని, మండలంలోని పాఠశాలలకు అవసరమైన వాటి కొరకు చొప్పదండి లయన్స్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ తన వంతు సహకారం అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ మామిడి రాజేష్ పవార్, కోశాధికారి తొడుపునూరి సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, లయన్స్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ లయన్ పెద్ది లక్ష్మీకాంతం, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్లు వల్లాల క్రిష్ణహరి, కొల్లూరి ఆనందం, చింతల రవి, లయన్ సభ్యులు తొడుపునూరి లక్ష్మయ్య, సిరిపురం రాజు, తాటిపెల్లి శివకుమార్, బొల్లం సాంబమూర్తి, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదకు సహాయం చేయగలరు



**చొప్పదండి /కరీంనగర్, సెప్టెంబర్ 05 (అక్షరం న్యూస్ )**

చొప్పదండి మండలం భూపాలపట్నం గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన మడిపల్లి కనుకయ్య తీవ్ర అనారోగ్యం తో ఉండి, వైద్యం చేయించుకునుటకు డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారు. కావున ఎవరైనా సహాయం చేయాలనుకునే వారు మడిపెల్లి విజయ్ ఫోన్ పే నెంబర్ 6309322003 కు ఫోన్ పే ద్వారా తోచినంత సహాయం చేయగలరని భూపాలపట్నము ప్రజలు కోరుతున్నారు.మాజీ వైస్ ఎంపీపీ మునిగాల విజయలక్ష్మి చందు గౌడ్ తరుపున 5000 రూపాయలు,మడిపల్లి లక్ష్మణ్ 5000 రూపాయలు అందించారు.

# విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

## ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు మున్సిపల్ చైర్ పర్సన్ : కాపు సీతాలక్ష్మి



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ సెప్టెంబర్.05/ అక్షరం న్యూస్**

విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతా లక్ష్మీ అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధి లోని 6వార్డు లోని అంగన్వాడీ కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంగన్వాడి కేంద్రం లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతలక్ష్మి పాల్గొని సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రం లోని చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ సెప్టెంబర్ 5వ తేదీ నాడు సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటామని, సర్వేపల్లి రాధాకృష్ణ 1962 నుండి1967 వరకు భారతదేశానికి రెండవ రాష్ట్రపతిగా పనిచేసిన భారతీయ రాజకీయవేత్త, తత్వవేత్త పిల్లలకు మరియు ఉపాధ్యాయులకు ఆయన యొక్క గొప్పతనం గురించి తెలియజేశారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు.

# ఉపాధ్యాయులే జాతీయ నిర్మాతలు

## తల్లిదండ్రులే నాకు మొదటి గురువులు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

## విద్యార్థులను మందలించలేని స్థాయికి విద్యావ్యవస్థ మారింది కొత్తగూడెం ఎమ్మెల్యే: కూనంనేని



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ సెప్టెంబర్.05/ అక్షరం /కలెక్టరేట్ న్యూస్**

తల్లిదండ్రులే నాకు మొదటి గురువులని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పేర్కొన్నారు. ఐడిఓసి కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వరా చారి ఆధ్వర్యంలో కొత్తగూడెం శాసనసభ్యులు సాంబశివరావు అధ్యక్షతన గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుండి కళాశాల స్థాయి వరకు తనకు గురువులుగా ఉన్న వారందరినీ పేరుపేరునా స్మరించుకుంటూ... ఉపాధ్యాయుడు జాతీయ నిర్మాతలని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలుపుతూనే ఎంపిక కాని వారందరినీ తనలాగే విద్యార్థులందరూ జ్ఞాపకం పెట్టుకుంటారని వారు కూడా ఉత్తమ ఉపాధ్యాయులేనని కొనియాడారు. సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి నుండి ఏదో ఒకటి నేర్చుకుంటామని వారు కూడా గురువులతో సమానమేనని ఉద్ఘాటించారు. నిత్యజీవితంలో ప్రతి విషయంలోనూ గురువులు ఉంటారని, ఏదో ఒక సరికొత్త విషయాన్ని నేర్చుకుంటూ తరగతి గదిలో విశిష్ట బోధన చేయాలని, విద్యార్థుల హృదయాలలో గురువు యొక్క స్థానాన్ని పదిల పరుచుకోవాలన్నారు. కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు తన విజయాన్ని కోరుకున్నారని, ఉపాధ్యాయులు అంటే తనకు ఎనలేని గౌరవమని అన్నారు. గురువులకు ఈ సమాజంలో ప్రత్యేక స్థానం ఉన్నదన్నారు. గతంలో గురువులు, విద్యార్థి బడికి రాని సందర్భంలో ఇంటికి వెళ్లి పట్టుకొచ్చే పరిస్థితుల నుండి ప్రస్తుతం విద్యార్థులను మందలించలేని స్థాయికి విద్యావ్యవస్థ మారిందని తెలియజేశారు. గురువులు ఇతర వ్యాపకాలు చేయకుండా అంకితభావంతో పనిచేయాలని సూచించారు. గురువులు సమాజసేవకులుగా ఉండి విద్యార్థుల క్రమశిక్షణలో పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ, ప్రగతి సాధించాలని వివరించారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఎం వెంకటేశ్వర చారి మాట్లాడుతూ విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనేక కార్యక్రమాల నివేదికను సమర్పించారు. గడిచిన 2022, 2023 మరియు 2024 విద్యా సంవత్సరంలలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక ఆయిన 100 మంది ఉపాధ్యాయులకు సన్మానం, ప్రశంసా పత్రం అందిస్తున్నట్లు తెలిపారు. వీరితోపాటు గత రెండు సంవత్సరాలలో రాష్ట్రస్థాయిలో ఎంపికైన ఉపాధ్యాయులను సన్మానించినట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ,అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీ వేణుగోపాల్ , అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ విద్యాచందన, జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్ సతీష్ కుమార్,జిల్లా విద్యాశాఖ అకాడమీక్ మానిటరింగ్ అధికారి నాగరాజశేఖర్, జిల్లా సమ్మిళిత విద్య కోఆర్డినేటర్ షేక్ సైదులు, జిల్లా బాలిక అభివృద్ధి అధికారి జే అన్నామణి, ఏ సి జి ఈ మాధవరావు , మీడియా ఇంచార్జి దస్తగిరి, జిల్లాలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ,మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు సన్మాన గ్రహీతలు పాల్గొన్నారు. కార్యక్రమ ప్రారంభంలో శ్రీ దుర్గసాయి నృత్యనికేతన్, అభినయ నృత్య నాట్యాలయం, కేజీబీవీ పాల్వంచ విద్యార్థినులచే నృత్య కళ రూపాలు, నిర్వహించారు అవి చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వారికి కలెక్టర్ చేతుల మీదుగా మెమొంటోలు అందజేసి సత్కరించారు.

# శివరాంపల్లిలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 05 / అక్షరం న్యూస్ :**

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు ఎంతో కీలకంగా వ్యవహరిస్తారని జెడ్పిహెచ్ఎస్ శివరాంపల్లి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పడమటి శ్రీధర్ రెడ్డి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకొని శివరాంపల్లి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో 80 మంది ఉపాధ్యాయులను సన్మానించారు. సందర్భంగా పడమటి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. అన్ని వృత్తుల కన్నా ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని కొనియాడారు. మంచి విద్యార్థిగా క్రమశిక్షణ కలిగిన విద్యార్థిగా తీర్చిదిద్దడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్, ఉపాధ్యాయులు నరసింహ చారి, సుదర్శన్, సుధాకర్, కృష్ణయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు సునీత, ప్రాథమిక పాఠశాల అధ్యక్షురాలు బద్దం అంజమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవాలకు మాజీ మంత్రిని ఆహ్వానించిన మణికొండ బీఆర్ఎస్ నాయకులు




**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 05 / అక్షరం న్యూస్ :**

మణికొండ మున్సిపాలిటీ పరిధిలో సమస్యల పరిష్కారంలో అధికారులు చర్యలు తీసుకోవడం లేదని మణికొండ టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీమంత్రి రాష్ట్ర యువ నాయకుడు కార్తీక్ రెడ్డిలకు వివరించారు. గురువారం మణికొండ మున్సిపాలిటీ నాయకులు సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి వినాయక ఉత్సవాలకు ఆహ్వానించారు. ఈ మేరకు మణికొండ మున్సిపాలిటీలో తలెత్తుతున్న సమస్యలను వారికి వివరించారు. అంతే కాకుండా పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు సూచించారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. అంతేకాకుండా మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షునిగా సీతారాం ధూళిపాళ్లను నియమించాలని కోరడంతో ఈ నెల 8వ తేదీన సమావేశం ఏర్పాటు చేసి అధ్యక్ష పదవి బాధ్యతలు ఇచ్చేలా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మణికొండ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంబగల్ల ధనరాజ్, మహిళా అధ్యక్షురాలు రూపా రెడ్డి, సీనియర్ నాయకులు ముత్తంగి లక్ష్మయ్య, అందె లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, ఉపేంద్రనాథ్ రెడ్డి, యాలాల కిరణ్, రాజేంద్ర ప్రసాద్, షేక్ ఆరిఫ్, రామసుబ్బారెడ్డి, శ్రీధర్ గుప్తా, ప్రవీణ్, రఫిక్, శివ ముదిరాజ్, తిరుపతి, ఎల్లస్వామి, కృపాకర్, మొనేశ్, జైరామ్, మల్లాపురం శ్రీనివాస్, రుద్రపాటి ఉదయ్, సంగం ప్రశాంత్, చంద్రకాంత్, సాయి, జయరాం, మహిళా నాయకురాళ్లు విజయ లక్ష్మి, బత్తిని కీర్తి లతాగౌడ్, సురేఖ, రేఖా, సింధు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే ఎవరిని సహించేది లేదు

## గ్రామీణ వైద్యులు అర్హతకు మించి వైద్యం చేయరాదు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి: డా.ఎల్.భాస్కర్ నాయక్

## గుగులోత్ జస్వంత్ మృతికి కారణమైన గ్రామీణ వైద్యుడి పై చర్యలు తీసుకోవాలని స్థానికులు వినతి



**భద్రాద్రి జిల్లా /పాల్వంచ /సెప్టెంబర్.05/ అక్షరం న్యూస్**

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే ఎవరిని సహించేది లేదని,గ్రామీణ వైద్యులు అర్హతకు మించి వైద్యం చేయరాదు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.ఎల్.భాస్కర్ నాయక్ హెచ్చరించారు. పాల్వంచ మండలంలోని స్థానిక నవభారత్ ఏరియా నందు శేఖరం బంజర ప్రాంతంలో ఆర్ఎంపీ గా చలామణి అవుతున్న సతీష్....గుగులోత్ జస్వంత్(04) పిల్లవాడికి వచ్చిరాని వైద్యం చేసి ఇంజక్షన్ వేయటం వల్ల ఇన్ఫెక్షన్ గుర్రై ర్యాషెస్ రావడం వల్ల నవభారత్ నుంచి హైదరాబాద్ తీసుకెళ్లాలని సూచించడంతో మార్గమధ్యలోనే చనిపోయిన సంఘటన పై చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ఎల్.భాస్కర్ నాయక్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ ఘటనపై స్పందించిన జిల్లా వైద్య శాఖ అధికారి శేఖరం బంజర పీహెచ్సీ సందర్శించి అక్కడ వైద్యాధికారి తో మాట్లాడి, పరిసర ప్రాంతాల్ని పరిశీలించారు. అనంతరం అక్కడ పనిచేస్తున్న ఆర్ఎంపీ సతీష్ క్లినిక్ ని సందర్శించగా క్లినిక్ తాళం వేసి ఉండటం, అతను పోలీస్ కస్టడీలో ఉన్నాడని తెలుసుకున్నారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భాస్కర్ నాయక్ మాట్లాడుతూ క్లినిక్ ఏర్పాటు చేసుకొని సెలైన్లు ఎక్కించడం గాని, ఇంజక్షన్స్ వేయటం గాని చేసినట్లు మా దృష్టికి వస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా వైద్యాధికారి భాస్కర్ నాయక్ తో పాటు డాక్టర్ బాలాజీ నాయక్, ప్రోగ్రామ్ ఆఫీసర్ మరియు డిప్యూటీ డెమో ఎండి ఫయాజుద్దీన్, స్థానిక పిహెచ్సి డాక్టర్ కృష్ణకుమారి ఉన్నారు.

# మందకృష్ణ సన్మానించిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కిషన్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 05 / అక్షరం న్యూస్ :**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగను రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పెద్దపులి కిషన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామేశ్వరం స్వామి దాస్ లు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఆయనను వారు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణకు మందకృష్ణ మాదిగ చూపిన చొరవ మరువలేనిది అన్నారు. ఈ మేరకు శ్రమించినందుకు ఆయనకు అభినందనలు తెలిపామన్నారు.

### రాష్ట్రానికి హోం మంత్రి లేకపోవడం వల్లే

# జైనూర్ లాంటి ఘటనలు


హైదరాబాద్ (అక్షరంన్యూస్)



తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. రాష్ట్రానికి పూర్తిస్థాయి హోం మంత్రి లేకపోవడం వల్లే శాంతి భద్రతల సమస్యలు తలెత్తుతున్నాయని, జైనూర్ లాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు జైనూర్ ఘటనపై కేటీఆర్ ట్వీట్ చేశారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలో ఒక ఆదివాసీ మహిళపై జరిగిన అత్యాచారయత్నం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. అక్కడ జరిగిన హింసాత్మక చర్యల్లో అనేక ఆస్తుల విధ్వంసం జరగడం దురదృష్టకరం. బాధిత మహిళకు కేవలం లక్ష రూపాయల పరిహారం ఇచ్చి చేతులు దులుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించడం దుర్మార్గం. ఉద్రిక్తతలు పెచ్చరిల్లుతున్నాయని ముందస్తు సమాచారం ఉన్నా వాటిని నివారించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది అని కేటీఆర్ మండిపడ్డారు. జైనూర్‌లో తక్షణమే శాంతి నెలకొనేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. బాధిత మహిళకు మెరుగైన వైద్యం అందించి, నిందితుడికి కఠిన శిక్ష పడేలా చూడాలి. అల్లర్లలో ఇళ్లు, షాపులు కోల్పోయినవారికి సాయంగా నిలవాలి. పూర్తి స్థాయి హోం మంత్రి లేకుండానే తొమ్మిది నెలలుగా రాష్ట్రాన్ని నడపడం వల్లనే తరచూ ఇటువంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల కోసం హైకోర్టు మెట్లు ఎక్కాల్సి వచ్చింది : హరీశ్‌రావు

సిద్ధిపేట : – (అక్షరంన్యూస్)



బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పసి పిల్లల నుంచి మొదలుపెడితే పండు ముసలోళ్ల వరకు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఫలాలు అందుకున్నారు. అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను కేసీఆర్ అమలు చేశారు. ఈ సంక్షేమ పథకాల్లో ప్రధానమైనది కళ్యాణలక్ష్మి. కేసీఆర్ హయాంలో కళ్యాణలక్ష్మి చెక్కులు పెళ్లైన నెల రోజుల్లోనే లబ్ధిదారులకు అందించేవారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీకి నెలల సమయం పడుతోంది. సిద్ధిపేటలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కోసం రాష్ట్ర హైకోర్టు మెట్లు ఎక్కాల్సి వచ్చిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు కీలక వ్యాఖ్యలు చేశారు. చెక్కులు ఇద్దామంటే ప్రభుత్వ పెద్దలు ఎవరూ సహకరించడం లేదని పేర్కొన్నారు. లబ్ధిదారుల కోసం తానే స్వయంగా హైకోర్టుకు వెళ్లి కేసు వేసి ఆర్డర్ తీసుకొచ్చానని గుర్తు చేశారు. పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్ల కోసం ఉడతా భక్తి సహాయం చేయడం కోసం కేసీఆర్ ప్రారంభించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణలక్ష్మి పథకాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తుందని హరీశ్‌రావు మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వీలైనంత త్వరగా కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు తులం బంగారం అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హరీశ్‌రావు కోరారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో డెలివరీ అయితే బాలింతలకు ఇచ్చే కేసీఆర్ కిట్ కూడా బంద్ అయిందని తెలిపారు. సిద్దిపేట ప్రజల కోసం జీవితంలో మొదటిసారి హైకోర్టు మెట్లెక్కి చెక్కులు పంపిణీ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# నా ఫోన్ ప్రభుత్వం ట్యాప్ చేస్తోంది: కౌశిక్ రెడ్డి

కరీంనగర్ జిల్లా: – (అక్షరంన్యూస్)



తన ఫోన్ ను ప్రభుత్వం ట్యాప్ చేస్తోందని, ప్రతి ఎమ్మెల్యే), ఎమ్మెల్సీ ఎంపీల ఫోన్లు ట్యాపింగ్ అవుతున్నాయని, సీపీ ఫోన్ కూడా ట్యాప్ చేస్తున్నారని..తమ ఫోన్ ట్యాప్ చేయరని గ్యారంటీ ఏమిటని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన కరీంనగర్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రుణ మాఫీ కాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్రంలో కేవలం 40 శాతం మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందని, ఏక కాలంలో రుణ మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు కాదా అని అన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే ఫండ్స్ కాంగ్రెస్ ఫండ్స్ కావని, ఇవి ప్రజల సొమ్మని అన్నారు. తన నియోజకవర్గంలో ఓడిపోయినోడు చెక్కులు పంచుతుండని.. తెలంగాణలో పరిపాలన దరిద్రంగా జరుగుతోందని కౌశిక్ రెడ్డి విమర్శించారు. కేంద్ర హోం సహాయక శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను అడుగుతున్నా.... పార్లమెంట్ పరిధిలో సీపీ ఫోన్ ట్యాప్ జరిగినప్పుడు ఎందుకు స్పందించరని పాడి కౌశిక్ రెడ్డి ప్రశ్నించారు. దీనిపై ఖచ్చితంగా సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కాగా అధికారుల కోసం బ్లాక్ బుక్ రెడీ చేశానని.. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక అధికారులకు బ్లాక్ డేస్ ఉంటాయని పాడి కౌశిక్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. కాగా రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక పింఛన్ల పెంపు గురించి మర్చిపోయారని, మూడు నెలల పింఛన్లను రేవంత్ రెడ్డి ఆపారని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. వంద రోజుల్లో పింఛన్లు పెంచుతామని చెప్పిన రేవంత్ రెడ్డి ఎందుకు మాట తప్పారని ప్రశ్నించారు. తాము ప్రశ్నిస్తే ఎదురుదాడి చేస్తున్నారని మండిపడ్డారు. కుటుంబానికి ఇద్దరికి పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్న నియోజక వర్గాల్లో ప్రోటోకాల్స్ ఎందుకు పాటించడం లేదని నిలదీశారు. కళ్యాణలక్ష్మి చెక్కులను తమకు తెలియకుండా పంపిణీ చేస్తున్నారన్నారు. చెక్కులను ఎమ్మెల్యేకు ఇవ్వవద్దని మంత్రి ఎమ్మార్వోలకు ఆదేశాలు ఇస్తున్నారన్నారు. అధికారులు ప్రోటోకాల్ ప్రకారం చెక్కులు పంచకపోతే హై కోర్టుకు వెళ్తానని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు.

# హైడ్రా పేరుతో వసూళ్లకు పాల్పడితే జైలే గతి

హైదరాబాద్ (అక్షరంన్యూస్)



హైడ్రా పేరుతో వసూళ్లకు పాల్పడే వారిపై హైడ్రా చీఫ్ రంగనాథ్ సీరియస్ అయ్యారు. హైడ్రాకు ఫిర్యాదు చేస్తామంటూ బెదిరించి వసూళ్లకు పాల్పడితే జైలు జీవితం తప్పదంటూ వార్నింగ్ ఇచ్చారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లో నిర్మాణాలు చేసిన బిల్డర్లను బెదిరింపులకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. హైడ్రా పేరుతో వసూళ్లకు పాల్పడితే తమ దృష్టికి తీసుకురావాలంటూ రంగనాథ్ సూచించారు. అమీన్ పూర్‌లో వసూళ్లకు పాల్పడ్డ సామాజిక కార్యకర్త విప్లవ్ అరెస్ట్ అయ్యారు. .హైడ్రా విభాగాన్ని తప్పుదోవ పట్టించే విధంగా యత్నిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయంటూ రంగనాథ్ హెచ్చరికలు జారీ చేశారు.

ఏసీబీ డీజీ వార్న్.. హైడ్రా పేరు చెప్పి లంచాలు వసూలు చేస్తే చర్యలు తప్పవన్న ఏసీబీ డీజీ కూడా హెచ్చరించారు. హైడ్రా పేరుతో కొందరు ప్రైవేటు , ప్రభుత్వ అధికారులు పాత నోటీసులు ఇస్తున్నారన్నారు. ఫిర్యాదులను సాకుగా చూపి ప్రజల నుంచి లంచాలు డిమాండ్ చేస్తుట్లు తమ నోటీసుకి వచ్చిందన్నారు. డబ్బులు డిమాండ్ చేసిన హైడ్రా పేరును చూపిస్తే ఏసీబీకి ఫిర్యాదు చేయాలన్నారు. అలాంటి వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకోవడానికి వెంటనే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064ను సంప్రదించాలన్నారు. అటువంటి ఇన్‌ఫార్మర్ల పేర్లు గోప్యంగా, సురక్షితంగా ఉంచబడతాయని ఏసీబీ డీజీ పేర్కొన్నారు. ఇదీ సంగతి.. హైడ్రా పేరుతో బ్లాక్ మెయిల్‌కు పాల్పడుతున్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎమ్‌సీఓఆర్ ప్రాజెక్ట్స్ ఎల్ఎల్‌పీని నిర్మిస్తున్న బిల్డర్‌కు హైడ్రా పేరిట బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తి పై పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. హైడ్రా పేరిట బెదిరింపులకు పాల్పడుతున్న డాక్టర్ బండ్ల విప్లవ సిన్హా అనే వ్యక్తి పై బిల్డర్లు వాడల రాజేంద్రనాథ్, మంజునాథ్ రెడ్డి పిర్యాదు చేశారు. సోషల్ యాక్టివిస్ట్ , సోషల్ వర్కర్ అని బోర్డు పెట్టుకొని నిర్మాణం పనులు చూడడానికి వస్తున్న కస్టమర్లకు అసత్య ప్రచారం చేశాడు సదరు వ్యక్తి. హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో దగ్గరి పరిచయం అని చెప్పి కలిసి దిగిన ఫోటోలు చూపి విప్లవ సిన్హా అనే వ్యక్తి వాట్సప్ కాల్ చేసి బెదిరింపులు పాల్పడుతున్నట్లు బిల్డర్లు తెలిపారు. పిస్తా హౌస్ వద్ద కలుద్దామని చెప్పి అక్కడికి పిలిచి హైడ్రా రంగనాథ్‌తో కలిసి దిగిన ఫోటోలు చూపిస్తూ, రంగనాథ్ తనకు బాగా దగ్గరని అమీన్పూర్‌లో ఎలాంటి విషయమైనా తననే అడుగుతారని బెదిరింపులకు పాల్పడ్డాడని బిల్డర్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. "మీ నిర్మాణం జోలికి రావద్దు అంటే తనకు 20 లక్షల రూపాయలు ఇవ్వాలి. లేదంటే హైడ్రా నందు ఫిర్యాదు చేస్తా, ప్రతిరోజు వార్తా పత్రికల్లో మీ నిర్మాణం గురించి తప్పుగా రాయిస్తా" అంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. బిల్డర్ల ఫిర్యాదుతో సదరు వ్యక్తిపై అమీన్‌పూర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

# విప్లవాత్మక మార్పులకు హైదరాబాద్‌లా

## ఏ నగరమూ సిద్ధంగా లేదు: సీఎం రేవంత్

హైదరాబాద్ – (అక్షరంన్యూస్)

సరికొత్త ఆవిష్కరణలు ప్రపంచాన్ని మార్చాయని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నేటి తరం అద్భుత ఆవిష్కరణ ఏఐ అని కొనియాడారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో రాష్ట్ర ఐటీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్లోబల్ ఏఐ' సదస్సుకు సీఎం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హైదరాబాద్‌లో జీపీయూ ఆధారిత ఏఐ క్లౌడ్ ఏర్పాటులో భాగస్వామ్యంలో సదస్సులో చర్చించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడారు. "కొత్త ఆవిష్కరణలు ప్రజల జీవితాల్లో మార్పులు తెస్తాయి. అవి ఆశలతో పాటు భయాన్నీ తీసుకొస్తాయి. విప్లవాత్మక మార్పులకు హైదరాబాద్ మాదిరిగా ఏ నగరమూ సిద్ధంగా లేదు. ఏఐ ద్వారా భవిష్యత్తుకు బలమైన పునాది వేశాం. నాస్కామ్ సహకారంతో ఏఐ ఫ్రేమ్ వర్క్‌కు రూపకల్పన జరుగుతుంది. ఆవిష్కరణలకు పారిశ్రామిక నిపుణులతో రాష్ట్ర ప్రభుత్వం కలిసి పనిచేస్తోంది. అందరం కలిసికట్టుగా సరికొత్త భవిష్యత్తును ఆవిష్కరిద్దాం.

**హెచ్ఐసీసీలో గ్లోబల్ ఏఐ సదస్సు..**
**రోడ్‌మ్యాప్ ఆవిష్కరించిన సీఎం రేవంత్**

నగరంలోని హెచ్ఐసీసీలో గ్లోబల్ ఏఐ సదస్సు ప్రారంభమైంది. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ఏఐ రోడ్ మ్యాప్‌ను ఆవిష్కరించారు. రాబోయే రెండు, మూడేళ్లలో రాష్ట్రంలో ఏఐ అభివృద్ధికి చేపట్టే చర్యలను ఇందులో పేర్కొన్నారు. ఈ సదస్సుకు వివిధ ఐటీ సంస్థల ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. ఏఐలో పూర్తిగా పట్టు సాధించబోతున్నామన్నారు. తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఏటా అభివృద్ధి సాధిస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. డీప్‌ఫేక్ లాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఏఐని సరైన దారిలో ఉపయోగించుకుంటామని చెప్పారు. ప్రపంచస్థాయి యూనివర్సిటీలతో ఒప్పందం కుదుర్చుకుంటున్నామని పేర్కొన్నారు. ఎథికల్ ఏఐ విషయంలో జపాన్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌కు సమీపంలో 200 ఎకరాల్లో ఏఐ సిటీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రపంచ స్థాయి ఏఐ కంపెనీలు ఇక్కడ ఏర్పాటు అయ్యేలా చూస్తామని వివరించారు. రాబోయే రెండు రోజులు హెచ్ఐసీసీ వేదికగా ఏఐ పైనా చర్చలు, సెమినార్లు ఉంటాయని శ్రీధర్‌బాబు తెలిపారు.



# స్కామ్ కాల్స్‌కు ఏఐతో చెక్.. ట్రూకాలర్ కొత్త ఫీచర్




గుర్తు తెలీని నంబర్ నుంచి ఫోన్.. కాల్ లిఫ్ట్ చేయగానే అవతలి వ్యక్తి కంగారుగా మాట్లాడుతూ.. 'నేను ప్రమాదంలో చిక్కుకున్నా.నా ఫోన్ పోయింది. అత్యవసరంగా డబ్బు కావాలి' అంటూ ప్రాణ స్నేహితుడి వాయిస్. ఆ మాటలు విని క్షణం కూడా ఆలోచించకుండా ఆ నంబర్‌కు డబ్బులు పంపేస్తుంటారు. వాస్తవానికి ఇదో కొత్త తరహా స్కామ్. ఇటీవల కాలంలో ఏఐ సాయంతో వ్యక్తుల వాయిస్‌ను క్లోన్ చేసి సైబర్ నేరగాళ్లు మోసాలకు తెగబడుతున్నారు. మోసపోయిన విషయం బాధితులకు కూడా కొన్నిసార్లు ఆలస్యంగా తెలుస్తుంది. ఇలాంటి మోసాలకు చెక్ పెట్టేందుకు ట్రూకాలర్ కొత్త సదుపాయం తీసుకొచ్చింది. ఏఐ సాయంతో ఏఐ స్కామ్ కాల్స్‌ను గుర్తించేందుకు కొత్త ఫీచర్‌ను తీసుకొచ్చింది.ఏదైనా కాల్ వచ్చినప్పుడు ఆ వాయిస్ ఏఐ సాయంతో జనరేట్ చేసినదా? కాదా? అనేది కొన్ని క్షణాల్లో ట్రూకాలర్ ఈ ఫీచర్ చెప్పేస్తుంది. అందుకోసం కొన్ని క్షణాల పాటు ఆ వాయిస్‌ను రికార్డు చేసి అనలైజ్ చేస్తుంది. ఇందుకోసం తమ సొంత ఏఐ మోడల్‌ను వినియోగించినట్లు ట్రూకాలర్ తెలిపింది. సోషల్‌మీడియాలోని వీడియోలతో పాటు కొందరు వ్యక్తుల వాయిస్‌ను ఉపయోగించినట్టు ట్రూకాలర్ తెలిపింది.ఏఐ స్కామ్ కాల్స్‌ను గుర్తించేందుకు ట్రూకాలర్‌ను డిఫాల్ట్ కాలర్ యాప్‌గా సెట్ చేసుకోవాల్సి ఉంటుంది. ఆపై ఏదైనా అనుమానాస్పద కాల్ వస్తే స్టార్ట్ డిటెక్షన్‌పై క్లిక్ చేస్తే కాల్‌ను రికార్డు చేసికొన్ని క్షణాల్లో దాన్ని అనలైజ్ చేస్తుంది. ఫలితాన్ని నోటిఫికేషన్ రూపంలో తెలియజేస్తుంది. తొలుత అమెరికాలోని ఆండ్రాయిడ్ ప్రీమియం యూజర్లకు ఈ సదుపాయం అందుబాటులోకి తీసుకురానున్నట్లు కంపెనీ తెలిపింది. రాబోయే నెలల్లో భారత్ సహా ఇతర మార్కెట్లకు ఈ సదుపాయం తీసుకొస్తామని కంపెనీ తెలిపింది.

# సెకండ్ డే 'టోగా పార్టీ' స్పెషల్




ప్రపంచ కుబేరుడు ముకేశ్ అంబానీ కుటుంబం మరోసారి గ్రాండ్ పార్టీ ఇస్తోంది. జులైలో చిన్నకుమారుడు అనంత్ అంబానీ-రాధికా మర్చంట్ వివాహం జరగనున్న తరుణంలో..రెండో ప్రీ వెడ్డింగ్ వేడుకలు చేస్తోంది. అయితే ఈసారి నడి సంద్రంలో ఒక క్రూజ్ షిప్‌లో అతిథులకు ఐరోపా స్టైల్‌లో ఆతిథ్యం రుచి చూపించనుంది. మే 29 నుంచి జూన్ ఒకటి వరకు పలురకాల థీమ్స్‌లో ఈ పార్టీలు జరుగుతున్నాయి. ఇక రెండో రోజు రోమన్ హాలిడే పేరిట 'టోగా పార్టీ' నిర్వహించనున్నారు.ఆ సందర్భంగా అందరూ గ్రీక్-రోమన్ సంస్కృతిని ప్రతిబింబించేలా దుస్తులు ధరించనున్నారు. అవి పురాతన రోమన్లు ధరించిన వస్త్రాలను పోలిఉంటాయి. వాటిని సాధారణంగా దుప్పట్లతో తయారుచేస్తారు. వాటికి జతగా శాండిల్స్ వేసుకుంటారు. అంతా ఆటపాటలతో ఎంజాయ్ చేస్తారు. ఇక, ఈ లగ్జరీ క్రూజ్ షిప్‌లో ఇటలీ నుంచి ఫ్రాన్స్ వరకు ప్రయాణించి సముద్ర అందాలను వీక్షించనున్నారు. ఈసారి 800 మంది గెస్ట్‌లకు అంబానీ కుటుంబం ఆతిథ్యం ఇస్తోంది.వీరి వివాహం జులై 12న జరగనుందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. జులై 14న అతిథులకు విందు ఇవ్వనున్నారు. ముంబయిలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్ ఇందుకు వేదిక కానుందని తెలుస్తోంది. ఈ వివరాలతో కూడిన వెడ్డింగ్ కార్డ్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇక ఈ జంట ఇప్పటికే మార్చిలో ఒకసారి ప్రీవెడ్డింగ్ పార్టీ ఇచ్చింది. ఈ వేడుకలకు ప్రపంచస్థాయి ప్రముఖులు హాజరయ్యారు. దాంతో అందుకు వేదికైన గుజరాత్‌లోని జామ్‌నగర్ పేరు అంతర్జాతీయంగా వినిపించింది. ముందస్తు వేడుకలే ఇంత అట్టహాసంగా జరుగుతుంటే.. ఇక పెళ్లి ఏ స్థాయిలో ఉంటుందోనన్న ఆసక్తి అందరిలో నెలకొంది.

# రికార్డుల్ని బద్దలు కొట్టిన జియో సినిమా.. ఐపీఎల్‌కు 62కోట్ల వ్యూస్!

రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన జియో సినిమా ఐపీఎల్ ప్రసారాల్లో సరికొత్త రికార్డులను నెలకొల్పింది.ఈ సీజన్‌లో రికార్డు స్థాయిలో వ్యూస్‌ను సొంతం చేసుకుంది. ఐపీఎల్ 2024 సీజన్‌లో జియో సినిమా వేదికగా మ్యాచ్ వీక్షించిన వారి సంఖ్య 62 కోట్లకు చేరింది. గతేడాదిలో నమోదైన సంఖ్యతో పోలిస్తే ఈ ఏడాది 53శాతం పెరిగింది. తాజా సీజన్‌లో 35,000 కోట్ల నిమిషాల వాచ్‌టైంను నమోదు చేసింది.ఐపీఎల్ సీజన్ మొదటి రోజున జరిగిన మ్యాచ్‌ను 11.3 కోట్ల మంది వీక్షించారు. గతేడాది మొదటి రోజు వ్యూయర్‌షిప్‌తో పోలిస్తే 51శాతం వృద్ధి చెందింది. వీక్షకులు సెషన్‌కు సగటున 75 నిమిషాలు వెచ్చించారు. గతేడాదిలో ఈ సెషన్ సమయం 60 నిమిషాలుగా ఉంది. జియో సినిమా తన వీడియో క్వాలిటీని పెంచింది. 4కె వీడియో క్వాలిటీ, మల్టీ క్యామ్ ఆప్షన్స్, 12భాషల్లో ఫీడ్, వంటి సదుపాయాలు తీసుకురావడం కూడా వ్యూయర్‌షిప్‌ను పెంచడంలో సాయపడ్డాయి.2024 పారిస్ ఒలింపిక్స్‌ను తన వేదిక ద్వారా వీక్షించే సదుపాయాన్ని అందించాలని జియో సినిమా ప్లాన్ చేస్తోంది. గంట కొద్దీ లైవ్, ఆన్- డిమాండ్ కంటెంట్‌ను ఇవ్వాలని చూస్తోంది. 2024 జులై 26న ఒలింపిక్స్ ప్రారంభం కానున్నాయి. ఆగస్టు 11న ముగింపు వేడుకలు జరగనున్నాయి.




# ప్రపంచంలో అత్యధికంగా ఇష్టపడే మాంసం ఏదో తెలుసా! భారత్‌లో ఏది ఇష్టపడతారంటే..

ఆరోగ్యంగా ఉండాలంటే ఓన్లీ శాకాహారమే కాక కొద్ది మొత్తంలో మాంసకృత్తులతో కూడిన ఆహారం తీసుకోవడం మంచిది. శరీరానకి అన్ని రకాల విటమిన్లు, ప్రోటీన్లు పుష్కలంగా లభించాలంటే తప్పనిసరిగా మాంసాహారం కూడా తీసుకోవాలసిందే.కొన్ని ప్రాంతాల్లో వివిధ జంతువుల మాంసాన్ని ఇష్టంగా తింటారు. ఇక మన దేశంలో కోడి, గొర్రె మాంసం ఎక్కువగా తింటారు. అయితే ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా తినే జంతు మాంస ఏదో తెలిస్తే షాకవ్వుతారు. ముఖ్యంగా మన భారత్‌లో ఏం తింటారో వింటే నోట మాట రాదు. ఇంతకీ ప్రపంచవ్యాప్తంగా ఏ జంతు మాంసాన్ని అత్యధికంగా ఇష్టపడుతున్నారంటే..గత కొన్నేళ్ల నుంచి ప్రపంచవ్యాప్తంగా మాంసాహార వినియోగం విపరీతంగా పెరిగింది. దీని రుచి బాగా ఎక్కువ ఉండటంతో అత్యధిక మంది వీటినే ఇష్టంగా ఆస్వాదిస్తున్నారు. అన్ని వనరులు అందుబాటులో ఉండటం కారణంగా కూడా ఈ మాంస వినియోగం ఎక్కువయ్యిందని చెప్పొచ్చు. ఇక 2017 లెక్కల ప్రకారం మాంసం వినియోగం ఏకంగా 330 మిలియన్ టన్నులు ఉంది. ప్రజల ఆదాయం పెరగడంతో పాటు ఆరోగ్యంపై స్పృహ కూడా ఎక్కువగా ఉండటంతో మాంసం వినియోగం పెరిగిందనే చెప్పొచ్చు. కొన్ని దేశాల్లో ఎలాంటి పరిస్థితులు ఉన్నా.. మాంసం వినియోగం మాత్రం తగ్గడం లేదు. అయితే సంపన్న దేశాల్లో మాంసం ఎక్కువగా వినియోగిస్తుండగా, పేద దేశాల్లో వినియోగం తక్కువగానే ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ఏ జంతువు మాంసం ఎక్కువగా ఇష్టపడుతున్నారో గమనిస్తే..పోర్క్ మాంసానికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలుస్తోంది.ఒక సర్వే ప్రకారం..ప్రపంచంలో అత్యధికంగా ప్రజలు ఇష్టపడే మాంసాల్లో ఈ పోర్క్ తొలి స్థానంలో నిలవడం విశేషం. ఆ తరువాత స్థానంలో చికెన్‌ను ఎక్కువగా ఇష్టపడుతున్నట్లు వెల్లడయ్యింది. భారత్లో కూడా చికెన్ వినియోగం ఎక్కువగా ఉంటుంది. ఆ తరువాత మూడో స్థానంలో గొడ్డు మాంసం ఎక్కువగా వినియోగిస్తున్నారు. దీని ధర తక్కువగా ఉండడంతో చాలా మంది దీనికి మొగ్గు చూపిస్తున్నారు. మేకలు నాలుగో స్థానంలో ఉన్నప్పటికీ ఎక్కువగా ఆసక్తి చూపడం లేదు. ఐదో స్థానంలో టర్కీ కోడి ఉంది. దీనిని ఎక్కువగా ఉత్తర అమెరికా, మెక్సికోలో ఎక్కువగా వాడుతారు.ప్రపంచంలో బాతు మాంసం ఆరో స్థానంలో నిలిచింది. దీనిని చైనా, అమెరికాలో ఎక్కువగా వినియోగిస్తారు. ఏడో స్థానంలో గేదె మాంసం ఉంది. దీనిని ఆసియాలోని కొన్ని దేశాల్లో ఎక్కువగా తింటారు. కుందేలు మాంసం 8వ స్థానంలో నిలిచింది. దీనిని చైనా, ఉత్తర కొరియాలో ఎక్కువగా తింటారు. తొమ్మిదో స్థానంలో జింక ఉండగా..జపాన్ లో ఈ మాంసాన్ని ఎక్కువగా వినియోగిస్తున్నారు.కాగా, అత్యంత తక్కువ మాంసం వినియోగిస్తున్న దేశంగా భారత్ నిలవడం విశేషం. ఇక్కడ మాంసాహారం కంటే శాఖాహారానికే ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తారు. మరో సర్వే ప్రకారం మూడింటరెండు వంతుల మాంసాహారం వినియోగిస్తున్నారని తేలినా.. సగటు వినియోగంతో పోలిస్తే తక్కువగానే ఉంది. ఎందుకంటే ఇక్కడ ఆధ్యాత్మిక భావాలు, సంప్రదాయాలు పట్టింపులు ఎక్కువగా ఉండడం వల్ల అంత తొందరగా మాంసాహారం జోలికి వెళ్లరు.





# పైనాపిల్ మంచిదని తినేస్తున్నారా? అతిగా తింటే సమస్యలు తప్పవు!

పైనాపిల్ అంటే అందరూ ఇష్టంగా తినరు. ఎందుకంటే అది తినంగానే నోటిలో ఏదో దురదగా అనిపిస్తుంది. కాస్త పులుపు, తీపి కలయికతో కూడిన ఒక విధమైన రుచితో ఉంటుంది.ప్రపంచవ్యాప్తంగా ఇండోనేషియా, ఫిలిప్పీన్స్ వంటి మూడు దేశాలు ప్రముఖంగా ఈ పండుని ఉత్పత్తి చేస్తాయి. దీన్ని సలాడ్‌లు, కాక్ టెయిల్ లేదా డిజార్ట్‌ల రూపంలో చాలామంది తీసుకంటుంటారు. అయితే ఈ పండుని తీసుకోవడం వల్ల చాలా రకాల వ్యాధులకు చెక్‌పెట్టడమే కాకుండా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీన్ని తీసుకోవడం ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో అలానే అతిగా తింటే అంతే స్థాయిలో సమస్యలు ఉన్నాయని చెబుతున్నారు నిపుణులు.పైనాపిల్ తీసుకుంటే ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయో న్యూట్రిషన్ అండ్ మెటబాలిజం జర్నల్‌లో ప్రచురితమయ్యింది. ఇది అందించే ప్రయోజనాలను చూసి నిపుణులే ఆశ్చర్యపోయారు. పైగా బరువువ తగ్గాలనే వారికి ఈ పండు గొప్ప వరమని చెబుతున్నారు. అదేసయంలో దీన్ని అధికంగా తీసుకుంటే జరిగే పరిణామాలను కూడా సవివరంగా వెల్లడించారు. అవేంట ంటే..?కలిగే ప్రయోజనాలు..అతిగా తీసుకుంటే తలెత్తే పరిణామాలు.. గమనిక: ఇది కేవలం అవగాహన కోసం మాత్రమే ఈ కథనం ఇవ్వడం జరిగింది. మీ ఆహారంలో భాగం చేసుకోవాలను కుంటే మాత్రం నిపుణులు లేదా ప్రముఖ డైటీషియన్లను సంప్రదించి తీసుకోవడం మంచిది.

# క్రాబ్స్‌తో కేక్ పాపర్స్.. ఇలా ఎప్పుడైనా ట్రై చేశారా?

**తయారీకి కావల్సినవి:**

పీతల గుజ్జు - అరకేజీబీ బటర్ - రెండు టేబుల్ స్పూన్లు, స్ప్రింగ్ ఆనియన్ తరుగు - పావు కప్పుబీ ఎర్రక్యాప్సికం తరుగు - రెండు టేబుల్ స్పూన్లు, సెలెరీ తరుగు - రెండు టేబుల్ స్పూన్లుబీ కోషర్ సాల్ట్ - రుచికి సరిపడా, కొత్తిమీర తరుగు - టేబుల్ స్పూనుబీ గుడ్డు - ఒకటిబీ సోయా సాస్ - పావు టీస్పూను, మయనైజ్ - పావు కప్పుబీ ఆవ పొడి - పావు టీస్పూనుబీ మిరియాల పొడి - పావు టీస్పూను, బ్రెడ్ క్రంప్స్ - ఒకటింబావు కప్పులుబీ నూనె - ఒకటిన్నర కప్పులు.స్పైసీడిప్: మయనైజ్ - అరకప్పుబీ నిమ్మరసం - టేబుల్ స్పూను, వెల్లుల్లి రెబ్బ - పెద్దది ఒకటి(సన్నగా తర గాలి)బీ చిల్లీ సాస్ - టీస్పూను.

**తయారీ విధానమిలా:**

బాణలిలో బటర్ వేసి, కరిగిన తరువాత.. స్ప్రింగ్ ఆనియన్ , క్యాప్సికం, సెలెరీ తరుగు వేసి వేయించాలి ముక్కలన్నీ మెత్తబడిన తరువాత పీతల గుజ్జు, కొత్తిమీర తరుగు వేసి వేయించాలి´ఇది వేగుతుండగానే.. ఒక గిన్నెలో గుడ్డు సొన, సోయా సాస్, మయనైజ్, ఆవపొడి, మిరియాల పొడి వేసి కలుపుకోవాలి కలిపిన వెంటనే వేగుతున్న పీతల గుజుజపెన ఈ మిశ్రమాన్ని వేసి ఐదు నిమిషాలు మగ్గనిచ్చి దించేయాలి. చల్లారాక మీడియం సైజు బాల్స్‌లా చుట్టుకోవాలి. బాల్స్ అన్నీ తయారయ్యాక.. బ్రెడ్ క్రంప్స్‌లో ముంచి కోటింగ్‌లా పట్టించి రిఫ్రిజిరేటర్‌లో పెట్టాలి´అరగంట తరువాత నూనెలో గోల్డెన్ బ్రౌన్ కలర్‌లోకి మారేంత వరకు ఫ్రై చేస్తే క్రాబ్ కేక్ పాపర్స్ రెడీ´స్పైసీడిప్ కోసం తీసుకున్న పదార్థాలను గిన్నెలో వేసి కలిపి.. వేడివేడి క్రాబ్ కేక్ పాపర్స్‌తో సర్వ్ చేసుకోవాలి.



## రహదారుల పునరుద్ధరణకు చర్యలు

**- ధ్వంసమైన రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం డిఈ శిరీష**



**హనుమకొండ/భీమదేవరపల్లి/సెప్టెంబర్ 05(అక్షరం న్యూస్):** ఇటీవల కురిసిన వర్షాలకు ధ్వంసమైన రహదారుల పునరుద్ధరణకు చర్యలు చేపట్టినట్లు పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం డిఈ శిరీష తెలిపారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తపల్లి, గట్లనర్సింగాపూర్, బొల్లోనిపల్లి, వంగర, కొప్పూరు తదితర గ్రామాల్లో వర్షాలకు కొట్టుకుపోయిన రోడ్లను గురువారం పరిశీలించారు. బొల్లోనిపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు పూర్తిగా ధ్వంసం కాగా రహదారి, కల్వర్టు నిర్మాణానికి రూ.43 లక్షల అంచనాతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. భీమదేవరపల్లి క్రాస్ రోడ్డు నుండి ములుకనూరు అంగడి వరకు రోడ్డు నిర్మాణం కోసం రూ.4లక్షల 50వేలు, కొప్పూరు నుండి జగన్నాథపూర్ రోడ్డు నిర్మాణానికి రూ.16లక్షల అంచనాలో ప్రతిపాదనలు తయారు చేసి పంపించినట్లు మండల పంచాయితీ రాజ్ ఏఈ వినయ్ రెడ్డి తెలిపారు. ముత్తారం నుండి తండా వరకు, ములుకనూరు నుండి నరహరి తండా వరకు రోడ్డు నిర్మాణం చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసామని, రెండు రోజుల్లో ప్రభుత్వానికి నివేదికలు అందజేస్తామని తెలిపారు. రోడ్డు నిర్మాణానికి అనుమతులు రాగానే పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు.

## నీట మునిగిన పంట పొలాలు

**- ఆదుకోవాలని రైతుల వేడుకోలు**



**హనుమకొండ/భీమదేవరపల్లి/సెప్టెంబర్ 05(అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట పొలాలు పూర్తిగా మునిగిపోయాయి. దీంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. మండలంలోని బొల్లోనిపల్లి గ్రామానికి చెందిన కొత్తగట్టు ఆగయ్య తనకున్న రెండు ఎకరాల భూమిలో వరి సాగు చేస్తూ జీవిస్తున్నాడు. కాగా ఇటీవల కురిసిన వర్షాలకు తన రెండు ఎకరాల వరి పొలం నీట మునిగి, ఇసుక, మట్టి చేరాయి. వర్షపు నీరు చేరడంతో పొలం అంతా పాడైందని బోరున విలపించాడు.సుమారు రూ.20 వేలు నష్టం వాటిల్లిందని వాపోయాడు. ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వేడుకుంటున్నాడు. మరోవైపు పంట పొలాలు నీటిలో ఉండిపోవడంతో పంటలు చెడిపోతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంట పొలాల్లో నిలిచిన నీరును దిగువకు పంపించేందుకు రైతులు ప్రయత్నం చేస్తున్నారు. పరిస్థితి ఇలా ఉంటే ఇప్పటివరకు వ్యవసాయ అధికారులు నష్టపోయిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## వరదల వేల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ఏ.ఎస్.పి శివం**

**ములుగు జిల్లా ప్రతినిధి/సెప్టెంబర్ 5/అక్షరం న్యూస్:** సెప్టెంబర్ 4నుండి9వ తారీకు వరకు ములుగు జిల్లా వ్యాప్తంగా భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ ములుగు జిల్లాకు ఆరంజ్ అలర్ట్ హెచ్చరి కలను జారీ చేసిన నేపథ్యలో ప్రజల భద్రత దృష్ట్యా గోదావరి ముంపుకు గురయ్యే లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచి స్తూ భద్రతా నియమావళితో కూడిన పత్రిక ప్రకటనను ఏటూరు నాగారం ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ గురువారం విడుదల చేశారు. జిల్లాలో వరద ముప్పు పొంచి ఉన్న ప్రాంత ప్రజలు అనవసర ప్రయాణాలను మానుకో వాలని అన్నారు.అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని ఇంటి లోపలే ఉండా లని సూచించారు.నదీ ప్రవాహాలు,వరద ముంపు నకు గురయ్యే లోతట్టు ప్రాంతాలకు దూరంగా ఉండాలని అన్నారు.ఆహారం,నీరు అత్యవసర సమయంలో ఉపయోగపడే మందులు సమ కూర్చుకోవాలని అన్నారు.ఎప్పటికప్పుడు అధికారులు అందించే తాజా వాతావరణ సమాచారాన్ని తెలుసుకోవాలన్నారు.సూచ నలు,సలహాలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు.ఆపద సమయంలో నివాస సమీపంలోని సురక్షిత ప్రాంతాల సమాచారాన్ని తెలుసుకోవాలన్నారు.అత్యవసర సమయంలో ఉపయోగపడే నంబర్లను కలిగి ఉండాలన్నారు. ఏ వేళలో నైనా సహాయం అందించడానికి పోలీస్ బృందాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. ప్రజలు పోలీసు వారి భద్రత నియమాలని పాటించి సహాయ సహకారాలను అందించాలని అభ్యర్థించారు.అత్యవసర పరిస్థి తుల్లో ఎటు వంటి సహాయానికైనా దగ్గరలోని పోలీస్ స్టేషన్ లేదా ఏఎస్పి ఏటూర్ నాగారం కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.వరదల పట్ల అప్రమత్తంగా ఉండి ప్రజలందరూ సురక్షితంగా ఉండాలని కోరారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 05(అక్షరం న్యూస్):** ఓదెల మండలంలోని పొత్కపల్లి పాఠశాలలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాలకు విశేష కృషినందించినటువంటి కీ.శే నర్సయ్య జ్ఞాపకార్థం, దివంగత గురువులు కీ.శే. రాంరెడ్డి సాబిర్ , నరసింహాచారి మరియు సరళ గార్లను స్మరించుకుంటూ పాఠశాల పూర్వ విద్యార్థులు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ పాఠశాల పొత్కపల్లిలో పని చేస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా గురువులు అంకిత భావంతో పనిచేస్తూ విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని పూర్వ విద్యార్థులు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య , ఉపాధ్యాయులు . శ్రీనివాస్, . భద్రయ్య, .శ్రీనివాస్, రమేష్, జైపాల్ రెడ్డి, రఘుపతి, రామకృష్ణ, అమృత కిషోర్, రవి, రవిందర్, పద్మావతి, శ్రీనివాస్, హరికృష్ణ, సుజన, సంజీవ్, సిఆర్పి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువు కట్ట తెగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి..

**- సిపిఎం పట్టణ కమిటీ డిమాండ్**



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ సెప్టెంబర్ 5 /అక్షరం న్యూస్ :** ప్రమాదపుటంచులో జగదీష్ కాలనీ... దేవస్థానం నిర్మించిన చెరువు కట్ట తెగే ప్రమాదం.. చెరువు కట్ట తెగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి... ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని తక్షణమే సమస్య పరిష్కరించాలి.. సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ డిమాండ్. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు భద్రాచలం పట్టణంలోని జగదీష్ కాలనీ శివారులో దేవస్థానం శాఖ వారు నిర్మించిన చెరువు కట్ట తెగే ప్రమాదం ఉందని, చెరువు కట్ట మట్టి జారిన ప్రాంతంలో ఇసుక బస్తాలు వేసి కట్ట తెగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సిపిఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి డిమాండ్ చేశారు. ఈరోజు ఉదయం జగదీష్ కాలనీ ప్రజలతో కలిసి గడ్డం స్వామి చెరువు కట్ట ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల క్రితం దేవస్థానం భూమిలో దేవస్థానం అధికారులు చెరువు నిర్మాణం చేపట్టారని నిర్మించిన చెరువు కట్ట ను పటిష్టంగా నిర్మించకుండా, రివిట్మెంటు లేకుండా తాత్కాలికంగా కట్ట పోయడం జరిగిందని, నేడు కురుస్తున్న వర్షాలకు చెరువులో పూర్తిగా నీరు చేరి చెరువు కట్ట పైనుండి నీరు పారడంతో చెరువు కట్ట కుంగి, మట్టి జారిపోయి కట్ట తెగే ప్రమాదం ఏర్పడిందని అన్నారు. కట్ట పైనుండి చెరువు నీరు కాలనీలోకి ప్రవేశించి కాలనీలోని ఇల్లు మొత్తం ముంపుకు గురయ్యాయని అన్నారు.. చెరువు కట్ట తెగితే జగదీష్ కాలనీతో పాటు ఎల్బీజీ నగర్, రాజుపేట కాలనీ లోని అనేక కుటుంబాలు ముంపుకు గురయ్యే ప్రమాదం ఉందని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు అని అన్నారు. తక్షణమే అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, సిపిఎం వార్డు కన్వీనర్ అంబోజురత్నం, పార్టీ శాఖ సభ్యులు సౌభాగ్యం జ వెంకటేశ్వర్లు, మోహన్ రావు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని విద్యా బోధన చేయాలి

**- శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**



**వికారాబాద్, సెప్టెంబర్ 5, అక్షరం న్యూస్ :** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని గురువారంజిల్లా కలెక్టర్ కార్యాలయం లో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించడం జరిగింది. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి, వందేమాతర గీతం ఆలాపనతో కార్యక్రమాన్ని ప్రాంభించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ పాఠశాలల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 39 మంది ఉపాధ్యాయులకు శాలువా, మెమోంటో, ప్రశంస పత్రాలతో శాసనమండలి సభ్యులు పట్నం మహేందర్ రెడ్డి, పరిగి, తాండూర్, చేవెళ్ల శాసనసభ్యులు టి. రామ్మోహన్ రెడ్డి, బి. మనోహర్ రెడ్డి, కాలే యాదయ్య, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి లతో కలిసి ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సభాపతి ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లు విద్యా ప్రాముఖ్యతను గుర్తించి ఎన్నో అద్భుతాలను సృష్టించారన్నారు. ఆ మహానీయులను స్మరించుకుంటూ విద్య పట్ల ఆసక్తిని పెంచాలని సభాపతి తెలిపారు. మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ అనే నానుడి ఉంది అంటే ఉపాధ్యాయుల పట్ల సమాజంలో ఎంత గౌరవం ఉంటుందో మనం అర్థం చేసుకోవచ్చని ఆయన అన్నారు. ఏ దేశ భవిష్యత్తు అయిన తరగతి గదుల్లోనే ప్రారంభమవుతుందని, సమాజానికి ఉపయోగపడే గురువుకు మన సమాజంలో ఎంతో గుర్తింపు ఉంటుందని, జీవితాలను మలుపుతిప్పే శక్తి గురువులకే ఉంటుందని ఆయన పేర్కొన్నారు. మనకు విద్యాబోధనలు అందించి, మన ఎదుగుదలకు కారకులైన గురువులను స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని చెబుతూ... తను చదువుకున్న రోజుల్లోనీ జోసెఫ్, లెక్కల మాస్టారును స్పీకర్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. పాఠశాల స్థాయి నుండి విద్యాబుద్ధులను నేర్పించి ఆర్థికంగా, రాజకీయంగా, ఉన్నత స్థాయి ఉద్యోగులుగా తీర్చి దిద్దిన ఘనత ఉపాధ్యాయులదేనని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 26 వేల పాఠశాలల్లో 20 లక్షల మంది పిల్లలు విద్యను అభ్యసిస్తున్నారని, ఇందులో ఎక్కువగా పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలు చదువుకుంటారని ఆయన తెలిపారు.

విద్యాభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తూ బడ్జెట్లో 21 వేల కోట్ల నిధులను కేటాయించడం జరిగిందని స్పీకర్ తెలిపారు. ప్రతి నియోజకవర్గ పరిధిలో 20 ఎకరాలకు స్థలానికి తగ్గకుండా భూములను ఎంపిక చేసి సమీకృత పాఠశాలలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం రూపకల్పన చేస్తుందని ఆయన అన్నారు. ప్రైవేటు రంగాలకు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో అన్ని విధాల మౌలిక సదుపాయాలు కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వం విద్య, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధను కనబరుస్తూ.. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి దిశగా తీసుకు వెళ్లేందుకు త్రిసభ్య విద్యా కమిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

లిజిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... జీవితంలో విద్యకు మించింది ఏది లేదన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సమాజంలో ఎన్నో మార్పులు వస్తున్నాయని, మార్పులకు అనుగుణంగా తమ జీవితాలను గొప్పగా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. దేశ రూపు రేఖలు మార్చాలంటే విద్య వల్లనే సాధ్యమని చెప్పిన మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం మాటలను కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. తనకు మొట్టమొదటి గురువు తన తల్లియేనని ఆయన అన్నారు. జిల్లాలోని 951 పాఠశాల ఉండగా ఇప్పటికే 250 పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని , మిగతా పాఠశాలలో పనులు పురోగతిలో ఉన్నాయని ఆయన తెలిపారు

లి జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి మాట్లాడుతూ... సమాజంలో మనము ఎంతటి స్థాయిలో ఉన్నప్పటికీ అలా ప్రభావితం చేసిన ఉపాధ్యాయులే గొప్పవారు అన్నారు. ఉపాధ్యాయులు ఇచ్చినటువంటి చదువు వంటి ఆస్తివలెను ఇతర దేశాల్లో కూడా భారతీయులు మెరుగ్గా పనిచేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో వికారాబాద్ ఆర్డీవో వాసు చంద్ర, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# సుప్రీంకోర్టు తీర్పు అనుసరించి నియామకాలు చేపట్టాలి



**- టీజీపీఎస్సీని కోరిన మందకృష్ణ మాదిగ...**

**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 5 (అక్షరంన్యూస్): హైదరాబాద్ :**ఎస్సీ వర్గీకరణ ప్రకారమే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని కోరుతూ టీజీపీఎస్సీ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి ఐపీఎస్,ను ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ గురువారం కలిసి వినతిప త్రం సమర్పించారు. హైదరాబాద్ లోని నాంపల్లిలో గల తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ కార్యాలయానికి వెళ్లి టీజీపీఎస్సీ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డిని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో గురువారం ప్రతినిధి బృందం కలిశారు.

ఆగష్టు ఒకటి వ తేదీన ఎస్సీ వర్గీకరణకు సానుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో భర్తీ చేయబోయే ఉద్యోగ నియామకాలన్ని ఎస్సీ వర్గీకరణ ప్రకారమే చేపట్టాలని ,ఇప్పటికే ఇచ్చిన నోటిఫికేషన్ లకు ,అలాగే ఇవ్వబోయే నోటిఫికేషన్ లకు అన్నిటికీ ఎస్సీ వర్గీకరణను వర్తింపజేయాలని మంద కృష్ణ మాదిగ మహేందర్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం భర్తీ కాబోతున్న ఉద్యోగ నియామకాల మీద మాదిగ విద్యార్థులు,నిరుద్యోగులు ఎంతో ఆశ పెట్టుకొని వేచి చూస్తున్నారని,వారికి తగిన న్యాయం జరగాలంటే ఎస్సీ వర్గీకరణ ప్రకారమే నియామకాలు ఉండాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ మీద సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన వెనువెంటనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంలో దేశంలో తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో ఉంటుందని,ఇప్పటి ఇచ్చిన ప్రతి నోటిఫికేషన్ కు ఎస్సీ వర్గీకరణను వర్తింప చేస్తామని అసెంబ్లీలో



ప్రకటించిన విషయాన్ని మహేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎస్సీ వర్గీకరణ అమలులో లేకపోవడం వల్ల తెలంగాణ రాష్ట్రంలో గత పది ఏళ్లలో జరిగిన ప్రతి ఉద్యోగ నియామకాలలో మాదిగ బిడ్డలకు అన్యాయం జరిగిందని తెలిపారు. సుప్రీం కోర్టు తీర్పు తరువాత కూడా ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా ఉద్యోగాలు భర్తీ అయితే మాదిగలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని,ఆ అన్యాయం జరగకుండా టీజీపీఎస్సీ చూడాలని విజ్ఞప్తి చేశారు. గతంలో ఎస్సీ వర్గీకరణ అమలు అవుతున్న క్రమంలో జరిగిన ఉద్యోగ నియామకాలకు సంబంధించిన కొన్ని విషయాలను మహేందర్ రెడ్డి దృష్టికి మంద కృష్ణ మాదిగ తీసుకెళ్ళారు. ఈ విషయాలను పరిగణలోకి తీసుకుని మాదిగలకు న్యాయం జరిగేలా తగిన నిర్ణయాలు ద్వారా ఉద్యోగ నియామకాలు జరిగేలా చూడాలని మంద కృష్ణ మాదిగ మహేందర్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.ఈ విజ్ఞప్తి పట్ల మహేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ,ఎమ్మెస్ ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ,ఎంఎస్పి జాతీయ నాయకులు తిప్పరపు లక్ష్మణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు బుంజూరు విజయ్ మాదిగ,ఎంఎస్పి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు టీవీ నరసింహ మాదిగ,ఎమ్మెస్ ఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామరపు శ్రీనివాస్ మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ జాతీయ కార్యదర్శి పల్లెర్ల సుధాకర్ మాదిగ,ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భైరపోగు శివ కుమార్ మాదిగ, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు మునరతి అరుణ్, హైదారాబాద్ జిల్లా ఎమ్మెస్ పి ప్రధాన కార్యదర్శి పూజలొల్ల రవి మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుపల్లిఅనిల్ మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు జంపాల మహేష్ మాదిగ,హైదారాబాద్ జిల్లా నాయకులు శివ మాదిగ, ఎస్.కె శ్రీనివాస్,లక్ష్మణ్ , నరసింహా తదితరులు పాల్గొన్నారు.

## వైరా క్రాంతి జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా సర్వేపల్లి జయంతి






**ఖమ్మం/వైరా సెప్టెంబర్ 5 (అక్షరంన్యూస్):** వైరా స్థానిక క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ అధ్యాపక వృత్తితో ప్రారంభించి దేశంలో అత్యున్నత పదవులు అయినా ఉపరాష్ట్రపతి రాష్ట్రపతిగా దేశానికి అనేక సేవలందించారని ఆయన సేవలు గుర్తింపుగా భారత ప్రభుత్వం భారతరత్న ఇవ్వటం జరిగిందని అన్నారు. డాక్టర్ సర్వేపల్లి జీవిత విశేషాలు అనుసరిస్తూ సమాజ నిర్మాణం కోసం నిరంతరం విద్యార్థులు శ్రమించాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ఎన్ ఎస్ ఎస్ పి ఓ లింగారావు, అధ్యాపకులు వేణు, మజీద్, నరేంద్ర,చైతన్య, నాగలక్ష్మి రాము, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యా సంస్థల కరస్పాండెంట్ ని ఘనంగా సన్మానించారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా సన్మాన పురస్కారాన్ని అందుకున్న గూళ్ళ అంజన్ కుమార్



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఎన్టిపిసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న గూళ్ళ అంజనీ కుమార్ యాదవ్ హైదరాబాదులోని రవీంద్రభారతిలో గురుపూజోత్సవం సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు అందుకున్నారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ టీచర్లకు అవార్డులు ప్రకటించి సన్మానించింది. సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క మంత్రి పున్నం ప్రభాకర్ ముఖ్య కార్యదర్శి విద్యాశాఖ బుర్ర వెంకటేశం ఐఏఎస్ శ్రీమతి శృతి ఓజా ఐఏఎస్ కమిషనర్ ఇంటర్మీడియట్ విద్య మరియు సెక్రెటరీ మరియు ఎమ్మెల్సీ శాసనసభ్యులు ఉత్తమ రెడ్డి పాల్గొన్నారు. 2022లో నేషనల్ అవార్డు సాధించిన అంజనీ కుమార్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం పట్ల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## డ్రైనేజీని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**- దళిత లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు**



**బొంకూరి కైలాసం , పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 5 అక్షరం న్యూస్:** పట్టణంలోని సుభాష్ నగర్ లో డ్రైనేజీని ఆక్రమించుకుని, దానిపై రోడ్డు వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని దళిత లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బొంకూరి కైలాసం, అంబాల నరేష్ మున్సిపల్ కమిషనర్ ను కోరారు. ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో తాము జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశామని, ఈ విషయంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ స్పందించి చర్యలు చేపట్టాలని కోరారు. గత వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాల వల్ల శుభాష్ కాలనీ నీరు బయటకు పోకుండా ఈ కబ్జాతో నీట మునిగిందన్నారు. దీనిని వేంటనే తొలగించి కాలనీ వాసుల ఇబ్బందులు తొలగించాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు



**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 05 అక్షరం న్యూస్:** పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురులో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ఉత్సవ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ జి రవీందర్ రెడ్డి సభా అధ్యక్షత వహించగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కే సదయ సీనియర్ లెక్చరర్ రకీబ్ ఏ రాజేందర్ జి నరసింహారాజు ఉపాధ్యాయ దినోత్సవం ప్రాధాన్యత గురించి ప్రస్తుత సమాజ స్థితిగతుల గురించి మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## దేశ భవిష్యత్తును మార్చే శక్తి ఉపాధ్యాయుడికి ఉంది

**- ఎస్ఏపీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ పి.శివ ప్రకాష్**



**వికారాబాద్, సెప్టెంబర్ 05,అక్షరం న్యూస్ :**విద్యార్థుల జీవిత గమ్యాన్ని మార్చి వారిని సరైన మార్గంలో నడిపించే శక్తి ఒక ఉపాధ్యాయుడికి ఉంటుంది. అలాగే ఉపాధ్యాయుడు అనుకుంటే దేశ భవిష్యత్తును కూడా మార్చగలాడు. అలాంటి ఉపాధ్యాయులను గౌరవిస్తూ ఉపాధ్యాయుల దినోత్సవం జరుపుకోవడం శుభపరిణామం అని ఎస్ఏపీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ పి.శివ ప్రకాష్ అన్నారు. టీచర్స్ డే ను పురస్కరించుకొని గురువారం వికారాబాద్ పట్టణంలోని న్యూ నాగార్జున హై స్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల యాజమాన్య సభ్యులు ఎస్ఏపీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ పి.శివప్రకాష్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఉపాధ్యాయుల యొక్క విశిష్టతను, గురుశిష్యుల సంబంధాన్ని గురించి విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కె.శైలశ్రీ, డైరెక్టర్లు విజేందర్ రెడ్డి, బాబురావు, రవి కుమార్, లాలూ ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 5/అక్షరంన్యూస్:** ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధి లోని 5వవార్డు గండి మాసానిపేట ప్రైమరీ పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినో త్సవాన్ని ఘనంగా నిర్వహించారు కార్యక్ర మంలో భాగంగా ముందుగా స్వర్గీయ డా క్టర్ సర్వేపల్లిరాధాకృష్ణన్ చిత్రపటానికి పూ లమాలవేసి ఘనంగా నివాళులు అర్పించా రు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణు క అధ్యక్షతన గ్రామానికి చెందినయువ నా యకులు బీజేవైఎం ఎల్లారెడ్డి పట్టణ అధ్య క్షుడు కుచలకంటి శంకర్ బీఆర్ఎస్ యువ నాయకుడు అట్కరి బబ్లు ఆధ్వర్యంలో పా ఠశాల సిబ్బందితోపాటు అంగన్వాడీ టీచర్ దేవకర్ణ లను శాలువాలతో ఘనంగా సన్మా నించారు ఈకార్యక్రమంలోపాఠశాల సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు

# జ్వర పీడితులు ఆసుపత్రిలో ఉచితంగా ఆరోగ్యసేవలు పొందాలి

**- ప్రత్యేక పర్యవేక్షణలో జ్వర పీడితుల వివరాల సేకరణ**
**- బిజినేపల్లి వైద్యాధికారి డాక్టర్ ఎం. శివకుమార్**

**నాగర్ కర్నూల్ జిల్లా /తెల్కపల్లి /సెప్టెంబర్ 5(అక్షరం న్యూస్ ):** కాలనుగుణంగా గ్రామాలలో విస్తరిస్తున్న చిరు వ్యాధులు, జరపీడుతుల వివరాలను అన్ని గ్రామాలలో వైద్య ఆరోగ్య సిబ్బంది ద్వారాసేకరిస్తున్నామని,అవసరమైన రోగులకు ప్రత్యేక వైద్య ఆరోగ్య చికిత్సలు అందిస్తున్నామని బిజినేపల్లి మండల వైద్యాధికారి డాక్టర్ ఎం.శివకుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పోలేపల్లి,మహాదేవునిపెట్, పోలేపల్లితండాల్లో నిర్వహిస్తున్న జ్వర పీడితుల వివరాల సేకరణను ప్రత్యేకంగా పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలతో ఇంటింటా ప్రత్యేక సర్వే నిర్వహిస్తున్నామని, జ్వరపీడుతుల వివరాలు సేకరించిఅవసరమైన వారికి చికిత్సలు వెంటనే అందిస్తున్నామన్నారు.రోగులు ఆసుపత్రి సేవలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.ప్రభుత్వం తెలంగాణ డయాగ్నస్టిక్ ల్యాబ్ ద్వారా ఉచితంగా మలేరియా,చికున్ గునియా,డెంగ్యూ, థైరాయిడ్,లివర్ ఫంక్షన్ టెస్ట్, రీనల్ ఫంక్షన్ టెస్ట్, అధునాతమైన ల్యాబ్ సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు వచ్చే సమయంలో ఆధార్ కార్డ్ సెల్,నెంబర్ తో రావాలని ఆయన సూచించారు. గ్రామాలలో దోమలు పుట్టకుండా పుట్టకుండా లార్వాతో ఇంటింటా అవగాహన కల్పిస్తున్నామని, నీటిలోని నేటి తోక పురుగులు, రేపటి దోమలు ఆయన అన్నారు.ప్రతి కుటుంబము వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు ఇంటి పరిసరాలు చుట్టు తప్పనిసరిగా పరిసరాల శుభ్రత పాటించాలని ఆయన సూచించారు. వర్షాకాల సమయంలో త్రాగునీటిని మరగకాచి,చల్లార్చి,వడపోసి తాగాలని అన్నారు.రోగులకు మెరుగైన చికిత్సలు,ఆసుపత్రిలో అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో విస్తీర్ణ అధికారి రమేశ్ కుమార్,పర్యవేక్షకులు గంగ,తామర,అశోక్ కుమార్,ఆరోగ్య కార్యకర్తలు బేబీ



ఉమా,రషీదొద్దీన్, రామాలింగమ్మ, శ్వేత మీనా,మంగ,ఏస్. ఆంజనేయులు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి విద్యానికేతన్‌లో ఉపాధ్యాయ దినోత్సవం

**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 05 అక్షరం న్యూస్:** పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకుని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జీవితంలో ఇంట్లో తల్లిదండ్రులు తర్వాత గురువులే ప్రముఖ పాత్రను పోషిస్తారని అన్నారు ఈ సమాజంలో మన పాత్ర ఏమిటో తెలియజేసి ఓమంచి మనిషిగా తీర్చిదిద్దుతారని అదేవిధంగా సమాజంలో మంచి పౌరులని తీర్చిదిద్దే గొప్ప బాధ్యతను ఉపాధ్యాయులు నిర్వహిస్తారని తెలిపారు అందుకే సమాజంలో వారి పట్ల ప్రత్యేకమైన గౌరవ అభిమానం ఉంటాయని తమకు ఓనమాలు నేర్పించిన గురువులను ప్రతి ఒక్కరూ స్మరించుకుంటారని అలాంటి గొప్ప ఉపాధ్యాయులను గౌరవించుకోవడానికి ప్రతి ఏడాది మన దేశంలో సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటారు అని తెలిపారు ఉపాధ్యాయుల దినోత్సవం అనేది వారి కృషికి ధన్యవాదాలు అని చెప్పడానికి ఒక గొప్ప మార్గం డాక్టర్ రాధాకృష్ణన్ ఉపాధ్యాయుడుగా రాబోయే తరాలకు మంచి భవిష్యత్తును అందించేందుకు బాటలు వేస్తారని అందుకే ఆయన విద్యార్థుల నుంచి ఎనలేని అభిమానాన్ని సంపాదించుకున్నారని అన్నారు ఆయన ఉపాధ్యాయుడుగా సమాజానికి దేశానికి చేసిన సేవలను దృష్టిలో పెట్టుకుని ఆయన పుట్టిన రోజున టీచర్స్ డే గా నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారిందని వ్యక్తి ఎంత ఎదిగినా దానికి పునాది వేసేది కచ్చితంగా టీచర్లే వారు ఇచ్చే అక్షర జ్ఞానం వారందించే అవగాహన లోతైన విశ్లేషణ చెప్పే మాట తిట్టే తిట్లు అన్ని విద్యార్థి మంచి కోసమే అని తెలిపారు కాబట్టి విద్యార్థులంతా టీచర్లు చెప్పిన పాఠాలను శ్రద్ధగా




విని బాగా చదువుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు అనంతరం పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల సేవలను కొనియాడి వారిని ఘనంగా సన్మానించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు తర్వాత పాఠశాల విద్యార్థినిలు నూర్ ఫాతిమా పూరెల్ల హన్విత లు గురువుల యొక్క గొప్పదనాన్ని గూర్చి ఇచ్చిన ఉపన్యాసాలు చూపరులను వారి బాల్య స్మృతులలోకి వెళ్లి గురువుల యొక్క జ్ఞాపకాలు నెమరేసుకునేలా చేశాయి ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ ప్రిన్సిపాల్ విజయ్ ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గురువుల సేవ మరువలేనిది

**- ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమంలో కావటి రాజు యాదవ్**

**ఓదెల / పెద్దపల్లి సెప్టెంబర్ 05(అక్షరం న్యూస్):** ఓదెల మండలంలోని ఇందుర్తి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి సి ఘనంగా నివాళు లర్పించారు అనంతరం పాఠశాలలోని ఉపాధ్యాయిని ఉపాద్యులందరికి శాలువాలతో ఘనంగా సన్మానించిన యాదవ సంఘం మండల అధ్యక్షులు కావటి రాజు యాదవ్.ఈ సందర్భంగా రాజు యాదవ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తే గురువులు పునర్జన్మ నిచ్చి మంచి మంచి విద్యను నేర్పి ప్రయోజకులను చేసి ప్రపంచానికి పరిచయం చేస్తారు గురువుల సేవ ఎన్నటికీ మరువలేని అని అన్నారు

సర్వేపల్లి రాధాకృష్ణ తమిళనాడులోని తిరుతానిలో మధ్య తరగతి కుటుంబంలో 05 సెప్టెంబర్ 1988 లో జన్మించినారు. అయన మద్రాసులోని క్రిస్టియన్ కళాశాలలో తత్వశాస్త్రం అభ్యసించినాడు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ 1952 లో భారతదేశానికి ఉపరాష్ట్రపతిగా నియమితులై 1962 వరకు కొనసాగారు,అదేవిధంగా 1962లో భారతదేశానికి రెండో రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహించారు దేశంలోని తనకు 1969 లో భారత ప్రభుత్వం భారతరత్న తో సత్కరించినది అతను మంచి పొలిటీషియన్ మంచి ఫిలాసఫర్ మరియు మంచి ప్రొఫెసర్,హిందూ బనారస్ కళాశాలకు వైస్ ఛాన్సెలర్ విధులు నిర్వహించినరు నోబెల్ శాంతి బహుమతికి 11 సార్లు మరియు నోబెల్ బహుమతి కి 27 సార్లు సాహిత్యం లో నోబెల్ బహుమతికి 16 సార్లు నామినేట్ అయ్యారని తను పాఠశాల నుండి వెళుతున్నప్పుడు విద్యార్థులు వెళ్ళవద్దని చాలామంది విద్యార్థులు



ఏడ్చారని ఉద్యోగరీత్యా తప్పదని తెలుపగా తనమీద వున్నా ప్రేమ తో రైల్వేస్టేషన్ వరకు ఎద్దులు లేకుండా ఎడ్లబండి పైన తీసుకెళ్లారని 1962 లో విద్యార్థులు మరియు మిత్రులు పుట్టిన రోజు వేడుకలకు అనుమతించాలని అభ్యర్థించారని అందుకు అయన నవ్వుతూ నా పుట్టినరోజు కు బదులు ఉపాధ్యాయ దినోత్సవం జరిపితే బాగుంటుందని సూచించినరు అప్పటినుండి సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టిన రోజును ఉపాధ్యాయ దినోత్సవంగ జరుపుకోవడం జరుగుతుంది.తను 17-04-1975 లో మరణించడం బాధాకరం. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయ బృందం రాజుయాదవ్ కు కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమం లో యాదవ సంగము మండల అధ్యక్షులు కావటి రాజుయాదవ్ బయమ్మపల్లి పంచాయతీ కార్యదర్శి శ్రీనుయాదవ్,కారోబార్ బకరాపు కుమారస్వామి యాదవ్. డోబిల మల్లయ్య మరియు హెచ్ఎం జెట్టి రాధా, ఉపాధ్యాయులు బి శ్రీనివాస్,పి శ్రీనివాస్, ఎం కుమారస్వామి, జి సుభాషచంద్రబోస్ తో పాటు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రఘునాధపాలెం అమరులకు విప్లవ జోహార్లు

**- ఈ ఎన్కౌంటర్ కు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి**
**- మావోయిస్టు పార్టీపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలది ఒకటే అజెండా**
**- రఘునాధపాలెం అమలకు విప్లవ జోహార్లు అంటూ ఆజాద్ పేరు మీదుగా లేఖ విడుదల చేసిన మావోయిస్టులు**




**భద్రాద్రికొత్తగూడెం,కరకగూడెం, సెప్టెంబర్ 05(అక్షరంన్యూస్):**రఘునాథ పాలెం ఎన్కౌంటర్ విప్లవ ద్రోహులు అందించిన సమాచారం తో జరిగింది అంటూ మావోయిస్టులు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. ఈ ఎన్కౌంటర్లో డివిజన్ కమిటీ సభ్యులు కామ్రేడ్ లచ్చన్న తో పాటు మరో ఆరుగురు కామ్రేడ్ లు గ్రేహౌండ్స్ పోలీస్ల చేతి లో హత్య గావించబడ్డారు అని , ఈ ఎన్కౌంటర్ కు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి అని , గత కొంత కాలంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమిత్ షా ఆధ్వర్యంలో ఏర్పడ్డటూ వంటి పోలీస్ ముఠా నిరంతరం వివిధ దాడులకు తెగబడుతుంది . ఆపరేషన్ కాగర్ లో భాగంగా ఈ ఎన్కౌంటర్ జరిగింది అని భద్రాద్రి కొత్తగూడెం- అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ విడుదల చేసిన లేఖ లో తెలియజేశారు. పార్టీ నిర్మూలన కోసం రెండు ప్రభుత్వాలు తీవ్రంగా పోటీ పడుతున్నాయి. మావోయిస్టు పార్టీకి త్యాగాలు కొత్తమీ కాదనిలేఖ లో తెలియజేశారు. ఇప్పటికీ దోపిడీ పీడన లేని రాజ్యం కోసం రాజ్యం తో పోరాడి వేలా మంది కామ్రేడ్ల అమరులయ్యారు. మావోయిస్టు పార్టీని నిర్మూలించాలనే రెండు ప్రభుత్వాలు చేస్తున్న హత్యలను ప్రజలు గమనిస్తున్నారు . ఇలాంటి బూటకపు ఎన్కౌంటర్లు , దాడులకు మావోయిస్టు పార్టీ భయపడదు అని, రఘునాధపాలెం ఎన్కౌంటర్కు అధికార కాంగ్రెస్ పార్టీ పూర్తి బాధ్యత వహించాలి. ముఖ్యంగా జిల్లాకు చెందిన మంత్రులు ప్రధాన బాధ్యత వహించాల్సి ఉంటుంది. కామ్రేడ్స్ నెత్తుటి బాకి తీర్చుకుంటామని భద్రాద్రి కొత్తగూడెం అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ లేఖలో పేర్కొన్నారు.

అమరులకు విప్లవ జోహార్లు...కామ్రేడ్ లచ్చన్న డివిజన్ కమిటీ సభ్యులు (రాయి గూడెం, ఛత్తీస్ ఘడ్), కామ్రేడ్ తులసి (పునేం లక్కీ ) లచ్చన్న సతీమణి,(ఛత్తీస్ ఘడ్,కుంబాడు), కామ్రేడ్ రాము పాల్వంచ-మణుగూరు ఏరియా కమాండర్ జగ్గారం, ఎటపాక (ఏ పి ), కామ్రేడ్ కోసి పార్టీ సభ్యురాలు,( ఛత్తీస్ ఘడ్ కోమటి పల్లి), కామ్రేడ్ గంగల్ పార్టీ సభ్యులు (ఛత్తీస్ ఘడ్ కోమటి పల్లి), కామ్రేడ్ దుర్గేశ్ పార్టీ సీనియర్ సభ్యులు (ఛత్తీస్ ఘడ్, బొట్టెం గ్రామం) వీరు తో పాటు గా ఒక గ్రామస్తుడిని కూడా సమాచారం ఉందని లేఖ లో తెలియజేశారు.

ఈ నెల 9 న జిల్లా బంద్ కు సహకరించండి...

రఘునాథ్పాలెం ఎన్కౌంటర్ కు నిరసనగాఈ నెల 9 న జిల్లా బంద్ కు పిలుపునిస్తున్నం అని , ప్రజలు, వ్యాపార సంస్థలు వలసిందిగా కోరుతున్నాం. రఘునాధ పాలెం ఎన్కౌంటర్ను ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, పిలుపునిస్తూ లేఖను విడుదల చేశారు..

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609